# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
11-4-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:24

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


సుదీర్ఘకాలం కెసిఆర్ పై పోరాడారు సీనియర్ నేత జీవన్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీలో ఉంటూ తెలంగాణ ముఖ్యమంత్రిగా వ్యవహరించిన కేసీఆర్ పై గట్టి యుద్ధమే చేశారు. కానీ అనుకోని రీతిలో అదే కెసిఆర్ చెంతకు చేరారు జీవన్ రెడ్డి. కొద్ది రోజుల కిందట కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే.



# చిరకాల శత్రువు చెంతకు జీవన్ రెడ్డి!

దశాబ్దాలుగా కెసిఆర్ పై పోరాటం

ఇప్పుడు అనుకోని రీతిలో ఆయన గొడుగు కిందకు

ఇద్దరు నేతల కలయిక ఒక భావోద్వేగం

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

నాలుగు దశాబ్దాల అనుబంధాన్ని వదులుకొని మరి గులాబీ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్నారు ఈ సీనియర్ నేత. ఎర్రబెల్లి ఫామ్ హౌస్ లో కెసిఆర్ ను కలిశారు. ఈ సందర్భంలోనే తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. దేవుడే నన్ను మీ వద్దకు పంపాడు అంటూ జీవన్ రెడ్డి కెసిఆర్ కు చెప్పారంటే ఆయన ఎంత భావోద్వేగానికి గురయ్యారు ఇట్టే అర్థం అవుతుంది.

**పక్కన పెట్టిన పార్టీ..**

కాంగ్రెస్ పార్టీలో నాలుగు దశాబ్దాలుగా పనిచేశారు జీవన్ రెడ్డి. ఉమ్మడి రాష్ట్రంలోనే మంత్రిగా వ్యవహరించారు. రాష్ట్ర విభజన తర్వాత కాంగ్రెస్ పార్టీకి ఎదురు దెబ్బ తగిలింది.

- మిగతా 2వ పేజీలో



# తెలంగాణ పోలీస్ బాస్ సివి ఆనంద్

## ఈ నెలాఖరున పదవీ విరమణ చేయనున్న డీజీపీ శివధర్ రెడ్డి

ముగ్గురు పేర్లతో ప్రభుత్వం సిఫారసు

ఆనంద్ వైపే సీఎం రేవంత్ మొగ్గు

తెలంగాణకు కొత్త డిజిపి రానున్నారు. ఎంపిక ప్రక్రియ దాదాపు తుది దశకు చేరుకుంది. 1991 బ్యాచ్ కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి సివి ఆనంద్ రాష్ట్ర పోలీస్ బాస్ గా రానున్నారు. దాదాపు ఆయన నియామకం పూర్తయినట్లు సమాచారం. ప్రస్తుతం హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు సివి ఆనంద్.

**క్రైమ్ మిర్రర్, తెలంగాణ బ్యూరో:**

క్షేత్రస్థాయిలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పరిపాలనలో ఉన్న అపార అనుభవం ఆయనకు కలిసి వచ్చింది. యూపీఎస్సీ ప్రతిపాదించిన ముగ్గురు పేర్లు సివి ఆనంద్, వినాయక్ ప్రభాకర్ ఆప్టే, సౌమ్య మిశ్రలు కాగా.. సీఎం రేవంత్ మాత్రం సివి ఆనంద్ వైపే మొగ్గు చూపినట్లు తెలుస్తోంది. దాదాపు ఆయన పేరును ఖరారు చేసినట్లు ప్రచారం నడుస్తోంది.

కలిసి వచ్చిన సీనియారిటీ.. తెలంగాణ ప్రస్తుత డిజిపిగా శివధర్ రెడ్డి ఉన్నారు. ఆయన పదవీకాలం

- మిగతా 2వ పేజీలో

## నేడు ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు

నగరంలో రెడ్ అలర్ట్ ప్రకటన

భారీగా బందోబస్తు ఏర్పాటు

2,3లో



## వివాదంలో మోనాలిసా పెళ్లి

పెళ్లినాటికి ఆమె మైనర్ అని గుర్తింపు

భర్తపై ఫోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు

# బీహార్‌కు 'సామ్రాట్'

కొత్త ముఖ్యమంత్రిగా సామ్రాట్ చౌదరి

నితీష్ కేంద్ర రాజకీయాల్లోకి

రాజ్యసభకు ప్రమోట్

బిజెపి అనూహ్య నిర్ణయం



**క్రైమ్ మిర్రర్, సెంట్రల్ డెస్క్:**

బీహార్ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయం. ఆ రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా బిజెపి నేత, ప్రస్తుత డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి బాధ్యతలు చేపట్టే అవకాశం ఉంది. రాష్ట్ర రాజకీయాల్లో సుదీర్ఘ కాలం పాటు ముఖ్యమంత్రిగా చక్రం తిప్పిన నితీష్ కుమార్ యుగం ముగిసినట్టే. ప్రస్తుత సీఎం గా ఉన్న నితీష్ కుమార్ కేంద్ర రాజకీయాల్లోకి వెళ్తున్న సంగతి తెలిసిందే. ఆయన పేరును రాజ్యసభకు పరిశీలిస్తున్నట్లు ఆ మధ్యన ప్రచారం నడిచింది. అయితే స్వయంగా నితీష్ కుమార్ దానిని ధ్రువీకరించారు. రాజ్యసభ పదవి చేపట్టడం ద్వారా కేంద్ర క్యాబినెట్ లోకి వెళ్తానని పరోక్ష సంకేతాలు అందించారు నితీష్. అయితే నితీష్ కుమార్ రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే బిజెపి హై కమాండ్

- మిగతా 2వ పేజీలో

# కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

ఇప్పుడే రిపేర్లు చేయడంలో ఆంతర్యం ఏమిటో

గతంలోనే చేసివుంటే రైతులకు మేలు జరిగేది కదా

కేవలం కమీషన్ల కోసమేనేమో అన్న అనుమానాలు

రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ జపం

జిహెచ్ఎంసిలో తీవ్ర అవినీతి జరుగుతోంది

మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాళేశ్వరాన్ని వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రెండున్నరేళ్లు దారుణంగా వ్యవహరించి



- మిగతా 3వ పేజీలో

# పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్

- మహిళా బిల్లు, డిలిమిటేషన్ అంశాలపై చర్చ
- ఈ రెండు అంశాలపై కాంగ్రెస్ సుదీర్ఘ కసరత్తు
- రాజకీయ లబ్ధికోసంమే ప్రత్యేక సమావేశాలన్న ఖర్గే
- తెలంగాణలో డీ లిమిటేషన్ నూ రేవంత్ నివేదిక సమర్పణ

**న్యూఢిల్లీ, (క్రైమ్ మిర్రర్):** జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సమాలోచనలు చేసింది.



- మిగతా 2వ పేజీలో

# నేడు లేదా రేపు ఇంటర్ ఫలితాలు

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ఇంటర్మీడియట్ ఫలితాల విడుదలపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడనుంది. తాజాగా అందుతున్న సమాచారం ప్రకారం, రాష్ట్ర విద్యాశాఖ ఏప్రిల్ 12న ఆదివారం



- మిగతా 2వ పేజీలో

# డిజిపి ఎదుట లొంగిపోయిన మావోయిస్టు

మొత్తం 42 మంది ఆయుధాలతో లొంగుబాటు

వారికి పునరావాసం కల్పిస్తామన్న శివధర్ రెడ్డి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టు అగ్రనేత, పీపుల్స్

- మిగతా 3, 2వ పేజీలో

# మావిగన్ పై ఐదేళ్లలో ఎందుకు మాట్లాడలేదు

అప్పుడు మూడు రాజధానులని ఎందుకు అన్నారు

ఐదేళ్లలో రాజధాని కోసం ఒక్క ఇటుకైనా పేర్చారా

ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం మొదలు పెట్టారు

పులివెందులకు అవి గొడ్డలి పేరు పెట్టాలి

అమ్మ విజయమ్మకు బొత్స బహిరంగ క్షమాపణలు చెప్పాలి

మీడియా ముందు జగన్‌ను ఏకి పారేసిన వైఎస్ షర్మిల



# లీకు వీరులు ఎవరు?

ఏపీ మంత్రివర్గంలో చర్చించాల్సిన అంశాలు బయటకు..

మీడియాలో కథనాలుగా..సీఎం చంద్రబాబు తీవ్ర ఆగ్రహం

**క్రైమ్ మిర్రర్, ఏపీ బ్యూరో:** ఏపీ క్యాబినెట్లో లీక్ వీరులు ఉన్నారా? క్యాబినెట్ నిర్ణయాలను ముందుగానే లీక్ చేస్తున్నారా? అయితే వారు ఎవరు? ఏపీ పొలిటికల్ వర్గాల్లో దీనిపైనే ఆసక్తికర

- మిగతా 2వ పేజీలో



# పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

ముఖ్యంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మహిళా బిల్లు, సీట్లు పెంపుదల వంటి రెండు అంశాలపై వ్యూహాత్మకంగా ఉండాలని నిర్ణయించారు. దేశ రాజధాని ఢిల్లీ ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించు కుంది. కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఈ భేటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అనారోగ్య కారణాల దృష్ట్యా సోనియా గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం వర్చువల్‌గా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సల్మాన్ ఖుర్షీద్, అంబికా సోనీ, సచిన్ పైలట్, భూపేశ్ బగేల్ తదితరులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరిని ఖరారు చేయనుంది. ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చించారు. 2026 తర్వాత జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య తమ వాదనలు వినిపించారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, భారతదేశంపై వాటి ప్రభావం, భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై చర్చించారు. కేవలం మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే బిల్లులను ఎలా అడ్డుకోవాలి లేదా చర్చలో ఎలా పైచేయి సాధించాలనే అంశంపై సభ్యులకు కాంగ్రెస్ అగ్రనేతలు దిశానిర్దేశం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ ప్రభుత్వం అనూహ్యంగా ప్రత్యేక సమావేశాలను పిలవడంతో ఈ అచిఅ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ బలోపేతంపై సీఎం రేవంత్‌రెడ్డి సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక ప్రసంగం చేసే అవకాశం ఉంది. సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఎన్నికల ప్రయోజనాల కోసమేనని చెప్పారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎటువంటి ప్రతిపాదన కాంగ్రెస్ ముందుకు రాలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టతని ఇచ్చామని, కేంద్రాన్ని డిమాండ్ కూడా చేశామని ప్రస్తావించారు. వెస్ట్ బెంగాల్, తమిళనాడు ఎన్నికలు జరుగుతున్న వేళ హఠాత్తుగా మహిళా రిజర్వేషన్ల బిల్లు సవరణ , పునర్విభజన చట్టం సవరణ బిల్లులను తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక అఖిలపక్ష సమావేశం పెట్టాలని పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలన్నీ కోరాయని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తమ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తుందని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

# చిరకాల శత్రువు చెంతకు జీవన్ రెడ్డి!

(మొదటి పేజీ తరువాయి)

ఆ సమయంలోనే ఎమ్మెల్యేగా ఎన్నికై చరిత్ర సృష్టించారు. అయితే జగిత్యాల నియోజకవర్గంలో దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న తనను పక్కనపెట్టి.. గులాబీ పార్టీ నుంచి వచ్చిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను ప్రాధాన్యత ఇవ్వడాన్ని తట్టుకోలేకపోయారు. ఎన్నో రకాల అభ్యంతరాలు చెప్పిన సీఎం రేవంత్ వినలేదు. అందుకే విధి లేక ఆయన గులాబీ పార్టీలో చేరిపోయారు. అయితే దశాబ్దం పాటు ఏ పార్టీతోనైతే పోరాటం చేశారో.. ఏ నాయకుడిపై పోరాడారో.. అదే నాయకుడి చెంతకు చేరడాన్ని ఆయన దేవుడిపై నెట్టారు. దానిని దైవ నిర్ణయం గా చెప్పారు.

**అక్కున చేర్చుకున్న గులాబీ బాస్..**

వాస్తవానికి జీవన్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకోవడం వెనుక అనేక రకాల కారణాలు ఉన్నాయి. దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి వెన్నుముకలా ఉన్న తనను.. తన రాజకీయ జీవితాన్ని ముగించినంత పని చేయడాన్ని ఆయన తట్టుకోలేక పోయారు. ఇటువంటి సమయంలో తన చిరకాల ప్రత్యర్థి అయిన కెసిఆర్ వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీతో పాటు రేవంత్ పై పగ తీర్చుకోవాలని భావించారు. కెసిఆర్ స్వయంగా విందు ఇచ్చి ఆప్యాయంగా పలకరించడం వై జీవన్ రెడ్డి పొంగిపోయారు. పైగా పార్టీలో సెక్రటరీ జనరల్ వంటి అత్యున్నత హోదా లభించవచ్చని హామీ ఉన్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ తనను అగౌరవపరిస్తే.. గులాబీ పార్టీ తన విషయంలో గౌరవం ఇచ్చేందుకు సిద్ధపడటం కూడా జీవన్ రెడ్డిని ఆకర్షించింది. తనను అవమానించిన కాంగ్రెస్ పార్టీ కంటే.. అక్కున చేర్చుకున్న కేసీఆర్ నాయకత్వమే మేలు అన్న నిర్ణయానికి వచ్చారు జీవన్ రెడ్డి.

# తెలంగాణ పోలీస్ బాస్ సివి ఆనంద్

ఈ ఏప్రిల్ తో ముగుస్తుంది. శివధర్ రెడ్డి 1994 బ్యాచ్ అధికారి. సివి ఆనంద్ ఆయన కంటే సీనియర్. దాదాపు ఓ మూడేళ్ల పాటు సీనియారిటీ కలిగిన అధికారి. కానీ గతంలో అనివార్య కారణాలవల్ల శివధర్ రెడ్డికి పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించాల్సి వచ్చింది. ఇప్పుడు నిబంధనల ప్రకారం యూపీఎస్సీ ప్యానెల్ ద్వారా పూర్తిస్థాయి డీజీపీ నియమించాల్సి వచ్చింది. సీనియారిటీ ప్రాతిపదికన సివి ఆనంద్ కు లైన్ క్లియర్ అయింది.

**ముఖ్యమంత్రి మొగ్గు అందుకే**

తెలంగాణ పోలీస్ శాఖలో.. క్యాడర్ పరంగా సివి ఆనంద్ కంటే సీనియర్లు ఎవరూ లేరు. 1989, 1990 బ్యాచ్ లకు చెందిన అధికారులు ఎప్పటికీ పదవీ విరమణ చేశారు. కొందరు కేంద్ర సర్వీస్ లో స్థిరపడ్డారు. అయితే సివి ఆనంద్ మాత్రం రాష్ట్రంలో సీనియర్ అధికారిగా నిలిచారు. ప్యానల్ లోని మిగిలిన ఇద్దరు అధికారులు వినాయక ప్రభాకర్ ఆప్టే, సౌమ్య మిశ్రా.. ఇద్దరూ 1994 బ్యాచ్ కు చెందిన వారే. వారిద్దరి కంటే దాదాపు మూడేళ్ల పాటు సీనియర్ సివి ఆనంద్. అందుకే సీఎం రేవంత్ రెడ్డి ఆయన వైపు మొగ్గు చూపినట్లు అర్థం అవుతోంది.

**రెండేళ్లకు పైగా ఆ పదవిలో..**

2028 మే వరకు సివి ఆనంద్ ఆ పోస్టులో కొనసాగే అవకాశం ఉంది. దాదాపు రెండేళ్ల వరకు అదే పదవిలో ఆయన ఉంటారు. ఆ తరువాత స్థానంలో వినాయక్ ఆప్టే ఉన్నారు. కానీ సుదీర్ఘకాలం ఆయన కేంద్ర సర్వీస్ లో కొనసాగుతూ వచ్చారు. రాష్ట్రంలో ఉన్న పరిస్థితులపై ఆనంద్ కు ఉన్న పట్టు ఆయనకు లేదు. ఈ అంశాలన్నింటినీ పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం సి వి ఆనంద్ పేరు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. మరో 20 రోజులు మాత్రమే ప్రస్తుత డిజిపి పదవీకాలం ఉండడంతో.. సివి ఆనంద్ నియామకం పై అధికారిక ఉత్తర్వులు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# బీహార్‌కు ‘సామ్రాట్’

సామ్రాట్ చౌదరి పేరును సీఎంగా అధికారికంగా ప్రకటించనున్నట్లు రాజకీయ వర్గాల్లో బలమైన ప్రచారం నడుస్తోంది.

**సుదీర్ఘ అనుబంధానికి తెర..**

దాదాపు 20 సంవత్సరాలకు పైగా బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతూ వచ్చారు నితీష్ కుమార్. తరచూ పార్టీలతో పాటు కూటములను మార్చుతూ తన ముఖ్యమంత్రి పదవిని పదిల పరుచుకుంటూ వచ్చారు. మొన్ననే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ ఘనవిజయం సాధించడంతో ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. అయితే నితీష్ పార్టీ కంటే ఇక్కడ బిజెపి ఎక్కువ స్థానాలు సాధించింది. కానీ ముఖ్యమంత్రి అభ్యర్థిగా నితీష్ కుమార్ పేరును ప్రకటించి ఎన్నికలకు వెళ్లడంతో ఆయనకు పదవి అప్పగించింది బిజెపి. అయితే పదే పదే ప్రభుత్వాలను మారుస్తూ పల్టీమార్ అనే ముద్ర వేసుకున్న నితీష్ ఈసారి అనూహ్యంగా రాష్ట్ర రాజకీయాలనుంచి తప్పుకుని జాతీయ రాజకీయాల వైపు అడుగులు వేశారు. తన చిరకాల కోరికగా ఉన్న రాజ్యసభ సభ్యత్వాన్ని నెరవేర్చుకునేందుకు ఆయన ఇటీవల ఎమ్మెల్సీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. తద్వారా బీహార్లో అతిపెద్ద పార్టీగా ఉన్న బిజెపికి తమ సొంత నేతను సీఎంగా నియమించుకునే స్వేచ్ఛ కల్పించారు.

**ఎట్టకేలకు బిజెపికి ఛాన్స్..**

బీహార్లో అధికారంలోకి రావాలని సుదీర్ఘకాలం పోరాడుతూ వచ్చింది భారతీయ జనతా పార్టీ. ఇన్నాళ్లకు మార్గం సుగమం అయింది. సామ్రాట్ చౌదరి ప్రస్తుతం బీహార్ డిప్యూటీ సీఎం గా ఉన్నారు. బలమైన ఓటు బ్యాంకు కలిగిన కుస్వాహ సామాజిక వర్గానికి చెందిన వారు. గత కొంతకాలంగా నితీష్ కుమార్ తన వారసుడిగా సామ్రాట్ చౌదరిని ప్రమోట్ చేస్తూ సంకేతాలు ఇచ్చారు. సామ్రాట్ చౌదరికి యువతలో మంచి పట్టు ఉంది. పార్టీకి అత్యంత విధేయుడు. అందుకే ఆయనను ముందు పెట్టి బీహార్లో బిజెపిని అభివృద్ధి చేయాలని భావిస్తోంది హై కమాండ్.

**కోర్ కమిటీలో నిర్ణయం..**

భారతీయ జనతా పార్టీలో ఎటువంటి నిర్ణయాలు తీసుకోవాలన్న కోర్ కమిటీ అభిప్రాయం ముఖ్యం. త్వరలో ఢిల్లీలో జరిగే బిజెపి కోర్ కమిటీ సమావేశంలో కొత్త ముఖ్యమంత్రి ఎంపికపై తుది నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు బీహార్ ముఖ్యమంత్రి పదవి కోసం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయి పేరు కూడా వినిపిస్తోంది. కానీ వివిధ సమీకరణలో భాగంగా సామ్రాట్ చౌదరి వైపే బీజేపీ హై కమాండ్ మొగ్గు చూపే అవకాశం ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో??

# నేడు ఇస్లామాబాద్‌లో శాంతి చర్చలు

ఇస్లామాబాద్: అమెరికా–ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించినా.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మాత్రం తొలగిపోలేదు. సీజ్‌ఫైర్ వేళ.. శాంతి చర్చలకు పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తోంది. ఏప్రిల్ 11న శనివారం రాజధాని ఇస్లామాబాద్‌లో ఈ చర్చలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పాకిస్థాన్ హై అలర్ట్‌లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వ భవనాలు, కీలక రహదారి మార్గాల వద్ద భద్రతా బలగాలు పహారా కాస్తున్నాయి. రాజధానిలోని రెడ్‌జోన్ చుట్టూ కట్టుదిట్టమైన భద్రత కొనసాగుతోంది. అక్కడ పరిమిత సంఖ్యలోనే జనసంచారం కనిపిస్తోంది. ఇస్లామాబాద్‌లో దేశ పార్లమెంట్, కీలక ప్రభుత్వ కార్యాలయాలు, లగ్జరీ హోటళ్లు, ఎంబసీలు, విదేశీ సంస్థల కార్యాలయాలున్న ప్రాంతాన్ని రెడ్‌జోన్‌గా పిలుస్తారు. ఈ చర్చల నేపథ్యంలో గురువారం, శుక్రవారం ఇస్లామాబాద్‌లో సెలవు ప్రకటించారు. దుకాణాలు మూతపడ్డాయి.తమ మధ్యవర్తిత్వంతోనే రెండు వారాల పాటు కాల్పుల విరమణ జరిగిందని చెప్పిన పాకిస్థాన్ (ఖజీతిబబిజీని).. ఇప్పుడు ఇరుదేశాల మధ్య శాంతిచర్చలకు ఆతిథ్యం ఇస్తోంది. ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ నేతృత్వంలోని బృందం అమెరికా తరఫున చర్చల్లో పాల్గొననున్నట్లు తెలుస్తోంది. ఇక ఇరాన్ వైపు నుంచి విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ, పార్లమెంట్ స్పీకర్ ఘాలిబాఫ్ పాక్ బయల్దేరారంటూ అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. ఈ వార్తలను ఇరాన్ ఖండించింది. వారిద్దరూ తమ రాజధాని టెహ్రాన్‌లోనే ఉన్నారని చెప్పింది. ఒకవేళ చర్చలంటూ జరిగితే.. హర్మూజ్‌పై నియంత్రణ, తమ దేశంపై ఉన్న ఆంక్షల నుంచి ఉపశమనం, తన మిత్రపక్షాలపై దాడులు చేయకూడదంటూ 10 పాయింట్ల డిమాండ్ల పైనే ఇరాన్ పట్టుబట్టే అవకాశం ఉంది.

# లీకు వీరులు ఎవరు?

(మొదటి పేజీ తరువాయి)

చర్చ నడుస్తోంది. ఈరోజు క్యాబినెట్ సమావేశం జరిగింది. అయితే ఈ సమావేశంలో చర్చించాల్సిన అజెండా ముందుగానే మీడియాకు లీక్ అయ్యింది. దీనిపైన సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. గతంలో ఇటువంటి లీకులతోనే ఎన్టీఆర్ మంత్రివర్గాన్ని రద్దు చేశారన్న విషయాన్ని గుర్తు చేశారు. క్యాబినెట్ అంశాలను లీక్ చేయడం ఎంతటి నేరమో వివరించే ప్రయత్నం చేశారు చంద్రబాబు. ఈరోజు క్యాబినెట్ సమావేశం ఉందనగా ఉదయం నుంచే అజెండా అంశాలు మీడియాలో చర్చకు రావడం చంద్రబాబు ఒక్కసారిగా షాక్ కు గురైనట్లు తెలుస్తోంది. అదే విషయాన్ని క్యాబినెట్ సమావేశంలో కూడా ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు సమాచారం. అసలు ఎందుకు ఇలా చేస్తున్నారు? ప్రత్యర్థులతో చేతులు కలిపారా? అనే విషయాలపై ప్రభుత్వం సీరియస్ గా దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**ఆసక్తికరంగా రాజకీయ పరిణామాలు..**

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్లో రాజకీయాలు ఆసక్తికరంగా ఉన్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలహీనపరిచేందుకు కూటమి ఏ ప్రయత్నాన్ని కూడా జారవిడుచుకోవడం లేదు. ముఖ్యంగా రాజధానుల స్టాండ్స్ విషయంలో జగన్మోహన్ రెడ్డి అడ్డంగా బుక్కయ్యారు. మావిగన్ ప్రతిపాదనతో సోషల్ మీడియాకు టార్గెట్ అయ్యారు. అయితే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అడ్డగోలుగా ఈ నిర్ణయాన్ని సమర్థించు కుంటోంది. కానీ జరగాల్సిన నష్టం ఆ పార్టీకి ఎప్పుడో జరిగిపోయింది. అయినా సరే మావిగన్ పై దూకుడుగా ముందుకు సాగుతోంది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ. కచ్చితంగా ఇది కూటమికి ప్లస్ గా మారింది. ఇటువంటి పరిస్థితుల్లోనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దూకుడుగా ముందుకు వెళ్లాలని నిర్ణయించింది. అందుకే విజయవాడ వేదికగా మావిగన్ కు అనుకూలంగా భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసింది.

**జగన్ సెల్ఫ్ గోల్..**

ప్రస్తుతం కూటమి ప్రభుత్వానికి అంతా సానుకూలంగా ఉంది. జగన్మోహన్ రెడ్డి సెల్ఫ్ గోల్ వేసుకున్నట్లు కనిపిస్తోంది. ఇటువంటి పరిస్థితుల్లో అమరావతి వేదికగా చంద్రబాబు మంత్రివర్గ సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. మంత్రులకు సమాచారం అందించారు. రాష్ట్రంలో మారిన రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో క్యాబినెట్ సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై సీరియస్ గానే కసరత్తు చేశారు. వాటిపై ప్రాథమికంగా మంత్రులకు సమాచారం ఇచ్చారు. ఇంతలోనే క్యాబినెట్ సమావేశాల విషయంలో చర్చించాల్సిన అంశాలు మీడియాలో కథనాలుగా వచ్చాయి. దీంతో ఒక్కసారిగా సీఎం చంద్రబాబు ఆశ్చర్యపోయారు. అసలు క్యాబినెట్ సమావేశంలో చర్చించాల్సిన అంశాలు మీడియాలో ఎలా వచ్చాయి అనే విషయంపై ఆరా తీశారు. అయితే కొంతమంది మంత్రులే లీకులు ఇచ్చినట్లు తేలడంతో ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారు.

**మూడు పార్టీలు ఉమ్మడిగా..**

ఏపీ క్యాబినెట్లో ప్రస్తుతం మూడు పార్టీల మంత్రులు ఉన్నారు. జనసేన నుంచి ముగ్గురు మంత్రులు ఉండగా బిజెపి నుంచి ఒకరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మిగతా 20 మంది మంత్రులు టిడిపి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. త్వరలో మంత్రివర్గ విస్తరణ ఉంటుందన్న ప్రచారం ఉంది. కొంతమంది మంత్రులకు ఉద్వాసన ఉంటుందన్న టాక్ నడుస్తోంది. సరిగ్గా ఇటువంటి సమయములోనే క్యాబినెట్ సమావేశంలో చర్చించాల్సిన అంశాలు బయటకు వెళ్లాయి. మీడియాకు ఎవరో ఒకరు సమాచారం అందించారు. దానిపై నిర్దిష్టమైన సమాచారం ప్రభుత్వం వద్ద ఉంది. కేవలం మంత్రివర్గం నుంచి తప్పిస్తారన్న మంత్రులే లీకులు ఇచ్చినట్లు ప్రచారం నడుస్తోంది. మరి అందులో ఎంత వాస్తవం ఉందో తెలియాలి.

# నేడు లేదా రేపు ఇంటర్ ఫలితాలు

ఫలితాలను వెల్లడించేందుకు రంగం సిద్ధం చేసినప్పటికీ, పలు జాతీయ స్థాయి నివేదికల ప్రకారం ఒక రోజు ముందే అంటే ఏప్రిల్ 11న శనివారం కూడా ఫలితాలు వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఈ ఏడాది ఫిబ్రవరి 26 నుంచి మార్చి 18 వరకు జరిగిన వార్షిక పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 9.9 లక్షల మంది విద్యార్థులు హాజరయ్యారు. ప్రథమ , ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఒకేసారి విడుదల చేసేందుకు బోర్డు అన్ని కసరత్తులు పూర్తి చేసింది. విద్యార్థులు తమ ఫలితాలను విడుదలైన వెంటనే అధికారిక వెబ్‌సైట్లలో హాల్ టికెట్ నంబర్‌ను నమోదు చేసి మార్కుల మెమోను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.



# మావిగన్ పై ఐదేళ్లలో ఎందుకు మాట్లాడలేదు

విజయవాడ: ఏపీ రాజధాని అమరావతికి జగన్ పేరుతో 'మావిగన్' సరే.. పులివెందులకు అవినాశ్ పేరుతో ' అవి గొడ్డలి' అని పెట్టాల్సిందని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ఎద్దేవా చేశారు. జగన్ పేరులో గన్ ఉందని, అవినాశ్ పేరులో వినాశనం ఉందన్నారు. ' ఎంతసేపూ నరకాలి.. చంపాలి.. నాశనం చేయాలి' ఇదే వైకాపా సిద్దాంతమని మండిపడ్డారు. నిండు సభలో విజయమ్మను అవమానించినందుకు బొత్స ఎంత ఏడ్చినా తక్కువేనన్నారు. మావిగన్.. ఎంతసేపూ గన్‌లు, గొడ్డల్లేనా? ఐదేళ్లలో రాజధాని కోసం ఒక్క ఇటుక కూడా పెట్టలేదు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజావేదిక కూల్చారు. ఇప్పుడు అమరావతి వద్దట.. మావిగన్ పెడతారట. పులివెందుల పేరు బదులు 'అవి గొడ్డలి' అని పెట్టండి. మావిగన్ అద్భుత ఆలోచనైతే.. ఐదేళ్లు అధికారంలో ఉండి ఎందుకు అమలు చేయలేదు. మావిగన్‌కు తక్కువ ఖర్చు అయితే.. మూడు రాజధానులు ఎందుకన్నారు? జగన్ ఐదేళ్లు నిద్రపోయారా? మావిగన్ మీద మా వైఖరి అడుగుతున్నారు. ఎవరైనా జోక్ వింటే బిగ్గరగా నవ్వుతారు.. మా నవ్వే 'మావిగన్' మీదున్న అర్థం. అమరావతిపై కాంగ్రెస్ వైఖరి ఇప్పటికే స్పష్టంగా చెప్పాం. పార్లమెంట్‌లోనూ మద్దతిచ్చాం. అమరావతి కట్టడం కేంద్రం బాధ్యత అని చెప్పాం. విభజన హామీలు నెరవేర్చాలని చెప్పాం. అమరావతికి పూర్తి మద్దతిస్తున్నాం. నన్ను కూటమికి దత్తపుత్రిక అంటున్నారు. పచ్చకామెర్లు వచ్చినవాడికి లోకమంతా పచ్చగా ఉంటుందట. జగన్ మాత్రం భాజపాకి దత్తపుత్రుడు. ఆయన మోదీతో అక్రమ పొత్తు పెట్టుకున్నారు. వీళ్లు అలా చేశారు కాబట్టి.. అందరూ అలాగే ఉంటారనుకోవడం పొరపాటు. మేం వైఎస్సార్ ఐడియాలజీకి నిజమైన వారసులం. వైఎస్సార్ పేరు వాడుకునే హక్కు ఎవరికీ లేదు. ప్రజల పక్షాన పోరాటం చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు. తన కన్నతల్లి వైఎస్ విజయమ్మకు శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ బహిరంగ క్షమాపణలు చెప్పాలని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. గతంలో నిండు అసెంబ్లీలో తన తల్లి వైఎస్ విజయమ్మను బొత్స సత్యనారాయణ అవమానించారని తెలిపారు. తన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డిని నాడు చులకన చేసి మాట్లాడి.. విజయమ్మను నిండు సభలో ఆయన కంటతడి పెట్టించారని చెప్పారు. ఆ తర్వాత విజయమ్మ ఇంటికి వచ్చి చాలా బాధపడ్డారని వైఎస్ షర్మిల గుర్తు చేసుకున్నారు. అమ్మను ఇంతగా బాధపెట్టిన బొత్స సత్యనారాయణకు ఇలా జరగాల్సిందేనని పేర్కొన్నారు.

## మూడవ రోజుకు చేరిన విద్యుత్ కార్మికుల సమ్మె



**చౌటుప్పల్, ఏప్రిల్ 10, క్రైమ్ మిర్రర్ :** రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ఆర్టిజన్ కార్మికులు మూడోరోజు చౌటుప్పల్ డివిజన్లో సమ్మెలో పాల్గొన్నారు. రాష్ట్ర జేఏసీ తరఫున 1104 రాష్ట్ర నాయకులు కృష్ణ పాల్గొని ఆర్టిజన్ కార్మికుల ఏపీఎస్పీ రూల్స్ వర్తించే వరకు సమ్మె విరమించేది లేదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్మికురాలు కృష్ణవేణి,అనిత, డివిజన్ చైర్మన్ విజయకుమార్,కన్వీనర్ పవన్, బాల శంకర్,కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వివాదంలో మోనాలిసా పెళ్లి

లక్నో,ఏప్రిల్10: కుంభమేళాలో ఒక్క ఫోటోతో రాత్రికి రాత్రే సోషల్ మీడియా స్టార్‌గా మారిన గిరిజన యువతి మోనాలిసా ఇప్పుడు తీవ్ర వివాదంలో చిక్కుకుంది. ఆమె ప్రేమ వివాహం చట్టపరమైన సమస్యల్లో పడడంతో చర్చనీయాంశంగా మారింది. సోషల్ మీడియాలో వైరల్ అయిన మోనాలిసా, అనంతరం ఫర్మన్ ఖాన్ అనే వ్యక్తిని ప్రేమించి వివాహం చేసుకుంది. అయితే ఈ పెళ్లి చట్టబద్ధతపై అనుమానాలు వ్యక్తమవడంతో విచారణ ప్రారంభమైంది.జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ రంగంలోకి దిగి దర్యాప్తు చేపట్టగా, అసలు విషయం మోనాలిసా మైనర్ అని తేలింది. మహేశ్వర్ ప్రభుత్వ ఆసుపత్రి రికార్డుల ప్రకారం మోనాలిసా 2009 డిసెంబర్ 30న జన్మించినట్లు తేలింది. అంటే 2026 మార్చిలో వివాహం జరిగే సమయానికి ఆమె వయస్సు కేవలం 16 సంవత్సరాలు మాత్రమే. వివాహానికి కనీస వయస్సు లేకపోవడంతో, ఆమె భర్తపై పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులో మరో సంచలన అంశం కూడా బయటపడింది. పెళ్లి జరిపించేందుకు మోనాలిసా పుట్టిన తేదీని మారుస్తూ నకిలీ ధృవీకరణ పత్రాలు సృష్టించినట్లు దర్యాప్తులో తేలింది. 2008లో పుట్టినట్లు చూపిస్తూ తప్పుడు సర్టిఫికెట్ల ఆధారంగా కేరళలోని ఆలయంలో వివాహం నిర్వహించినట్లు అధికారులు గుర్తించారు.ఈ వ్యవహారంలో కొన్ని సంస్థల ప్రమేయం ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది సాధారణ ప్రేమ వివాహం కాదని, ముందస్తుగా ప్రణాళికాబద్ధంగా చేసిన చర్యగా అధికారులు పరిశీలిస్తున్నారు. కేరళ నుంచి మధ్యప్రదేశ్ వరకు విస్తరించిన ఈ కేసును విచారణ బృందం కేవలం 72 గంటల్లోనే కీలకంగా ఛేదించింది. మహేశ్వర్ మున్సిపల్ అధికారులు ఇచ్చిన పాత జనన ధృవీకరణ పత్రాన్ని రద్దు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. మోనాలిసా తల్లిదండ్రులు సమర్పించిన కుల ధృవీకరణ పత్రాల ద్వారా ఆమె షెడ్యూల్డ్ తెగకు చెందిన మైనర్ బాలిక అని కూడా నిర్ధారితమైంది. మైనర్ బాలికని వివాహం చేసుకున్నందుకు ఫర్మన్ ఖాన్ ప్రస్తుతం తీవ్రమైన చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నాడు. పోక్సో చట్టం కింద కేసు నమోదు కావడంతో అతనిపై కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది.

## సీనియర్ సిటిజన్స్ భవనం ఏర్పాటు చేసుకోవడానికి స్థలం కేటాయించాలి

**మాజీ కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్**



**గండిపేట(క్రైం మిర్రర్):** బండ్లగూడ జాగీరులో సీనియర్ సిటిజన్స్ భవనం ఏర్పాటు చేసుకోవడానికి స్థలం కేటాయించిన మాజీ కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్ కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ సహకారంతో శుక్రవారం రంగారెడ్డి జిల్లా జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు శివరామిరెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, మల్లారెడ్డి, గుంటి శ్రీనాథ్ తదితరులున్నారు.

## నీటి సరఫరా చేయడానికి వాటర్ లైన్‌మెన్‌లు లేక సరఫరా జరగడం లేదు

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి**

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజలకు నీటిని సరఫరా చేసే వాటర్ లైన్‌మెన్‌లు లేక సరఫరా సరిగ్గా జరగడం లేదని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి సూచించారు. ఈ మేరకు శుక్రవారం రాజేంద్రనగర్ నియోజకవర్గం గండిపేట మండలం హైదర్షాకోట్ 123 డివిజన్ పరిధిలోని వాటర్ డిపార్ట్‌మెంట్ అధకారులతో వాటర్ లైన్‌మెన్ కొరత గురించి చర్చించారు. జీహెచ్ఎంసీ 121, 122, 123 డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కట్ట విష్ణులు మాట్లాడుతూ పని చేసే వాటర్‌లైన్‌మెన్‌లు ఇద్దరు మరణించడం జరిగిందన్నారు. ఇంకో ఇద్దరు డ్యూటీకి రావడం లేదన్నారు. ఇంకో అతను అనారోగ్యంతో బాధపడుతున్నారన్నారు. కాబట్టి అతి త్వరలో వారి స్థానంలో కొత్తవారిని నియమించాలని అధికారులకు విన్నవించారు. అధికారులు సానుకూలంగా స్పందించారని త్వరలోనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారన్నారు.



# డిజిపి ఎదుట లొంగిపోయిన మావోయిస్టు

లిబరేషన్ గెరిల్లా ఆర్మీ డిప్యూటీ కమాండర్ సోడిమల్ల కేశాలు లొంగిపోయారు. అతనితోపాటు మొత్తం 42 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారు. ఛత్తీస్‌గఢ్-తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల నుంచి వచ్చి వీరంతా లొంగిపోయారు. ములుగు, భూపాలపల్లి మీదుగా పోలీసుల వద్దకు వెళ్లి లొంగిపోతున్నట్లు ప్రకటించారు.అనంతరం సరిహద్దుల నుంచి పోలీసులు వీరిని వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించారు. మావోయిస్టు నేత హిడ్మా గెరిల్లాను వదిలి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీకి వెళ్లిన తర్వాత బెటాలియన్ బాధ్యతలను బద్సే దేవాకు, కేశాలుకు అప్పగించారు. అయితే, కొన్ని రోజులు కిందటే కమాండర్ దేవా.. తెలంగాణ పోలీసుల ఎదుట లొంగుపోయారు. ఆ తర్వాత బెటాలియన్ బాధ్యతలు నిర్వహిస్తున్న సోడిమల్ల కేశాలు సైతం తాజాగా శుక్రవారం లొంగిపోయారు.



ఇతనికి సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ వంటి పేర్లున్నాయి. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు.మొత్తం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయినట్లు తెలిపారు. వీరిలో గెరిల్లా బెటాలియన్ కమాండర్ సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ ఉన్నారని వెల్లడించారు. తెలంగాణ పోలీసుల ఎదుట ఆయుధాలు, బంగారంతో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసినట్లు చెప్పారు. 36 తుపాకులు, ఐదు ఏకే 47లు, నాలుగు ఎస్ఎల్ఆర్‌లు, 1,007 తూటాలతో పోలీసులు ముందు మావోలు లొంగిపోయినట్లు పేర్కొన్నారు. అలాగే 800 గ్రాముల బంగారం సైతం అప్పగించినట్లు వెల్లడించారు. వీరి లొంగుబాటుతో అత్యంత కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ పూర్తిగా కనుమరుగైనట్లు డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు.గత ఏడాదిన్నర కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా డీజీపీ ఎదుట లొంగిపోయారు. వీరిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ కేశాలు కూడా ఉన్నారు.

# కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. ఇప్పటికే ఈ న ఇర్ణయం తీసుకుని ఉంటే రైతులకు మేలు జరిగి ఉండేదని అన్నారు. హైదరాబాద్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ..కమిషన్ల కోసమే ఇప్పుడు కాళేశ్వరానికి మరమ్మతులు అంటున్నారని మండిపడ్డారు. మున్సిపల్, అర్బన్ ఫారెస్ట్రీలో తీవ్రమైన అవినీతి జరుగుతోందన్నారు. రియల్ ఎస్టేట్ కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్‌కు నష్టం చేయవద్దని కోరారు. అలాగే జీహెచ్ఎంసీలో తీవ్ర అవినీతి జరుగుతోందని కవిత ఆరోపించారు. అనేక గ్రామాలు జీహెచ్ఎంసీ పరిధిలో కలిసినా సరైన అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. హెచ్ఎండీఏ పరిధిలో 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టారని తెలిపారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ అభివృద్ధికి ఉపయోగించలేదని కవిత ఆరోపించారు. హెచ్ఎండీఏకు చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని గుర్తు చేశారు. 2017 నుంచి 2021 వరకు 480 కోట్ల రూపాయల పనులను నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని కవిత తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత మరో 1,140 కోట్ల రూపాయలను అదే పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని వెల్లడించారు. ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. రూ.50 కోట్ల టెండర్ వేస్తే దాదాపు 50 శాతం తిరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని.. కానీ నామినేషన్ పద్ధతిలో ఇలాంటి లాభం లేకపోవడం అవినీతికి దారితీస్తోందని ఆరోపించారు. నర్సరీ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న 6 వేల మంది స్కిల్డ్ లేబర్‌కు 23,800 రూపాయలు ఇవ్వాల్సి ఉందని కవిత తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ఒక కంపెనీపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ వేయించారని.. తర్వాత ఏమైందో తెలియాలని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డులో గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టును రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక కూడా కొనసాగిస్తున్నారని విమర్శించారు. దీనిపై ఆరోపణలు చేసిన రేవంత్ దీనిని ఎలా కొనసాగిస్తారని అన్నారు. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌పై ముఖ్యమంత్రి దృష్టి పెడుతున్నారని.. సీఎం దగ్గర బ్యాగులు మోసే వ్యక్తి చెప్పినట్టు మాత్రమే పనులు జరుగుతున్నాయని కవిత ఆరోపించారు. జీహెచ్ఎంసీ అంటే గుంపు మేస్త్రి పాలనలో జరుగుతున్న మహా అవినీతి అని వ్యాఖ్యానించారు. అవినీతి కోసమే సీఎం 'ఫ్యూచర్ సిటీ' అంటున్నారని కవిత అన్నారు. నెల 25వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 21 కమిటీలు వేశామని కవిత చెప్పారు. 500 మంది వలంటీర్లు సేవలు అందిస్తారని తెలిపారు. మహిళా బిల్లు అమలు కాకపోవడంతో 12 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు నష్టపోయారని చెప్పారు. 2027 జనగణన తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. ధర్మపురి అరవింద్‌లో పురుష అహంకారం కనిపిస్తోందని.. ప్రజలు ఆయన్ను ఎప్పుడో మర్చిపోయారని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాను.

## మల్కారం గ్రామంలో చట్టాలపైన అవగాహన కార్యక్రమం




**గండిపేట(క్రైం మిర్రర్):** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మల్కారం గ్రామంలో న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు రవికాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి చిన్న విషయాలపైన ఒకరిపై మరోకరు కేసులు పెట్టుకోని పోలీస్‌స్టేషన్, కోర్టుల చుట్టూ తిరగకూడదని తెలిపారు. ఉచిత న్యాయ సలహాలు, సూచనలకు రాజేంద్రనగర్ మండల న్యాయ సేవాధికార సంస్థ ఆశ్రయించి సూచనలను పాటించి నిర్ణయాలను తీసుకోవాలని తెలిపారు. స్థానిక సీఐ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ సివిల్ తగాదాలు న్యాయస్థానాలను ఆశ్రయించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ద్విచక్ర వాహనాలను నడిపే వారు తప్పకుండా హెల్మట్ పెట్టుకోని నడపాలన్నారు. కార్లు నడిపే వారు సీటు బెల్టు సరిగ్గా ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భిక్షపతిరెడ్డి, ఉపసర్పంచ్ రోహిత్‌కుమార్, డాక్టర్లు దివ్యశ్రీ, సుమిత్ర, రాజేంద్రనగర్ బార్ అసోసియేషన్ కార్యదర్శి నర్సింహ్మాచారి, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేందర్‌రెడ్డి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది నరేష్‌గౌడ్, సంజీవ, బాల్‌రెడ్డి, సింబాయసిస్ కళాశాల న్యాయ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రాజేంద్రనగర్ భవన నిర్మాణ కార్మికులకు ఇన్సూరెన్స్ కార్డుల అందజేత

**గండిపేట(క్రైం మిర్రర్):** భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న కార్మికులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను వినియోగించుకోవాలని సిఐటియూ(బిసిడబ్ల్యూ?యఎఫ్) రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చలకూర స్వామి అన్నారు. ఈ ఇన్సూరెన్స్ కార్డు వలన కార్మిక కుటుంబాలకు ఆర్థికంగా ఉపయోగపడుతుందని ప్రతి కార్మికుడు తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. పెళ్లి, ప్రసూతి కానుకగా 30 వేలు, సహజ మరణానికి రెండు లక్షలు, అంగవైకల్యానికి 3--4 లక్షలు, ప్రమాద మరణానికి 10 లక్షలు వస్తాయని అన్నారు. అలాగే ఈ ఇన్సూరెన్స్ కార్డును ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యూవల్ చేయించుకోవాలన్నారు. కార్డు రెన్యూవల్ లో ఉంటనే ఈ బెనిఫిట్స్ పొందుతారన్నారు. 18--58 సంవత్సరాలలోపు వయస్సు వాళ్లు అందరూ చేయించుకోవాలన్నారు. సిఐటియూ నిరంతరం కార్మికుల కోసం పోరాటం చేసే సంఘం అన్నారు. ఈ కార్యక్రమంలో బిసిడబ్ల్యూ?య బుద్వేల్ యూనియన్ ఉపాధ్యక్షులు రంగస్వామి, కాట్రావత్ కవిత, అంజి, శివ, వెంకటేష్, బంటు కృష్ణ, రాము, మదనమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

**రూ.5.20 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్ల స్వాధీనం**

**గండిపేట(క్రైం మిర్రర్):** ఇళ్లల్లో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని మైలార్‌దేవ్‌పల్లి పోలీసులు అరెస్టు చేశారు. రూ. 5.20 లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకోని రిమాండ్‌కు తరలించారు. మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం పోలీస్‌స్టేషన్ పరిధిలో సిరంగి బుచ్చయ్య తన కుటుంబ సభ్యులతో కలిసి జీవిస్తున్నాడు. ఈనెల 5వ తేదీన అర్ధరాత్రి ఒంటి గంట మసయంలో కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు తన ఇంట్లోకి ప్రవేశించి బంగారు ఆభరణాలు, మొబైల్ ఫోన్లు, నగదును దొంగలించారని ఫిర్యాదు చేశాడన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. షేక్ షబ్బీర్(24) కార్‌మెకానిక్‌గా పని చేస్తూ పుట్‌పాత్‌లు, లాడ్జీలలో ఉంటూ జీవిస్తున్నాడన్నారు. దర్యాప్తులో భాగంగా శుక్రవారం అతడిని అదుపులోకి తీసుకోని విచారించగా దొంగతనం చేసిన వివరాలను వెల్లడించడం జరిగిందన్నారు. అతడి వద్ద నుంచి రెండు బంగారు ఉంగరాలు, బంగారు వంకీ, బంగారు పుస్తెల తాడు, ఒప్పొ, ఐఫోన్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. వీటి మొత్తం విలువ 5.20 లక్షలు ఉంటుందని తెలిపారు.




ఇతను ఆయా ప్రాంతాల్లో సంచరిస్తూ రాత్రి వేళల్లో తలుపులు తెరిచి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుంటూ ఆ తరువాత ఆ ఇళ్లల్లోకి ప్రవేశించి, బంగారు ఆభరణాలు, మొబైల్‌ఫోన్లు, నగదును దొంగతనం చేస్తున్నాడన్నారు. దొంగలించిన సొత్తును తక్కువ ధరకు విక్రయించి విలాసవంతమైన జీవితాన్ని గడపటానికి అలవాటు చేసుకున్నాడన్నారు. ఇప్పటికే పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడన్నారు. చంద్రాయణగుట్ట డివిజన్ ఏసీపీ ఏ.సుధాకర్ పర్యవేక్షణ, మార్గదర్శకత్వంలో మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ, డిఐ మక్బూద్ ఆలీ, డిఎస్ఐ ఎస్.వి.రమణ, క్రై మ్ సిబ్బంది సమర్థవంతంగా పని చేసి సాంకేతిక ఆధారాలను సేకరించి నిందితుడిని అదుపులోకి తీసుకోని రిమాండ్‌కు తరలించారు.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు




# చౌటుప్పల్ లో ఓపెన్ ఫ్లై ఓవర్ ని నిర్మించాలి

## ఆర్డీవోకు వినతిపత్రం అందజేత

## సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి

**చౌటుప్పల్,ఏప్రిల్ 10, క్రైమ్ మిర్రర్:** చౌటుప్పల్ హైవే విస్తరణలో భాగంగా చౌటుప్పల్ బస్టాండు ఎదురుగా ఓపెన్ ఫ్లైఓవర్ బ్రిడ్జిని వేయాలని సిపిఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్డిఓ శేఖర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ....చౌటుప్పల్ చెరువు అలుగునీరు సాఫీగా వెళ్లే విధంగా హైవేకి రెండవ వైపు ఉన్న అండర్ డ్రైనేజీ లో కి పైప్ లైన్ ద్వారా కలిపి చెరువు నిండినప్పుడు, చెరువు కట్టకు, కాలనీవాసులకు ,హైవే రోడ్డు పైకి ,షాపుల్లోకి, నీరు రావడం జరుగుతుందని,కావున రెండవ వైపు ఉన్నటువంటి డ్రైనేజీకి పైపులైన్ కలపాల్సిందిగా కోరారు. హైవే రోడ్డు విస్తరణ పనులు త్వరగా పూర్తిచేసి,రోడ్డుకు ప్రజలు అటువైపుకు వెళ్లే విధంగా తాత్కాలికంగా వెసులుబాటు కలిగించాలని కోరారు. రోడ్డుకు రెండవ వైపు ప్రభుత్వం ఆసుపత్రి, కూరగాయల మార్కెట్, స్కూల్స్, ఉండడంవల్ల ప్రయాణికులు ,ప్రజలు, అటువైపు వెళ్లాలంటే చాలా దూరం నడుచుకుంటూ వెళ్లాల్సిన పరిస్థితి ఉందని, కావున రోడ్డు త్వరగా పూర్తిచేసి తాత్కాలిక రోడ్డు దాటే ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్, జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా,నాయకులు బండారు నరసింహ,బత్తుల దాసు, ఆదిమూలన నందీశ్వర్, ఆకుల ధర్మయ్య, కందగట్ల ఆనంద్, కొండే శ్రీశైలం, తూర్పునూరు మల్లేశం, బోయ యాదయ్య, జంగయ్య, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం




**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 10:** ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక మరియు హోమియో వైద్య పితామహుడు డాక్టర్ శామ్యూల్ హనిమన్ జన్మదిన సందర్భంగా ప్రపంచ యోగ దినోత్సవం భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయుష్ డిపార్ట్మెంట్ యోగ అవగాహనా శిబిరం మరియు ఆయుర్వేద, హోమియో మరియు యునాని వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరంని అనేక మంది రోగులు సద్వినియోగపరుచుకున్నారు. రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్యశాఖ అధికారి డా. తుకారం రాథోడ్, అదనపు జిల్లా అధికారి డా. సైదులు, ఏరియా హాస్పిటల్ ఆర్ఎంఒ డా. రాజశేఖర్ రెడ్డి, ఆయుష్ జిల్లా వైద్యాధికారి డా. వెంకటేశ్వరరావు, డాక్టర్లు రాజేందర్, లావణ్య, ఉషారాణి, జయ, వెన్నెల, పూజ,,రాజేష్, పారామెడికల్ సిబ్బంది, యోగ బోధకులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిరావు పూలే ఉత్సవ కమిటీ కన్వీనర్ గా పల్లగొర్ల మోదీ రాందేవ్



క్రైమ్ మిర్రర్ వలిగొండ;రాష్ట్ర ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్గా మాజీ ఎంపీ విహెచ్ హనుమంతరావు, వైస్ చైర్మన్ లను, కన్వీనర్ గా పల్లగొర్ల మోదీరాందేవ్ యాదవ్ ను నియమిస్తూ శుక్రవారం జీవో నెంబర్ 174 జారీ చేయడం జరిగింది.వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే మహనీయుని కమిటీలో చోటుదక్కడం అదృష్టంగా భావిస్తున్నాను 16 సంవత్సరాలుగా విద్యార్థుల హక్కుల కోసం తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేసినందుకుగాను గుర్తించి కన్వీనర్ గా బాధ్యతలు ఇచ్చిన ప్రభుత్వానికి,బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్ కృష్ణన్నకు ప్రత్యేక ధన్యవాదాలు పాదాభివందనాలు తెలియజేశారు.బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,బీసీ సంఘం జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ర్యాగ అరుణ్, పూలే కమిటీ చైర్మన్ వి.హెచ్ హనుమంతరావు అన్నకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.11వ తేదీన రవీంద్రభారతిలో మరియు జిల్లా కేంద్రాలతో పాటు మండల మరియు గ్రామాలలో పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేయాలన్నారు.

# మూఢాచారాల సంకెళ్లను తెంచిన విప్లవ సూర్యుడు 'మహాత్మా జ్యోతిరావు పూలే'





**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్,ఏప్రిల్ 10:** భారతదేశంలో సామాజిక సమానత్వం కోసం, అశాస్త్రీయ ఆచారాల నిర్మూలన కోసం తొలి గళం విప్పిన మహా మనీషి మహాత్మా జ్యోతిరావు పూలే నేడు హేతువాదులు, సైన్సు వాదులు మూఢనమ్మకాల నిర్మూలన కోసం ఏ అజ్ఞానపు చీకట్లతో పోరాడుతున్నారో, దానికి 150 ఏళ్ల క్రితమే పునాది వేసిన హేతువాది ఆయన. కేవలం అక్షరజ్ఞానం మాత్రమే కాకుండా, సమాజంలో పేరుకుపోయిన 'ఆచారాల అంధకారాన్ని' పారద్రోలడమే విద్య పరమార్థమని ఆయన నమ్మారు.నేడు ఏప్రియల్ 11 ఆయన జయంతి సందర్భంగా ఆయన సమాజంలో మూఢనమ్మకాలని ప్రజల నుండి దూరం చేయడానికి అలాగే ప్రజలను చైతన్య పరచడానికి వారు చేసిన సేవలు ఒకసారి స్మరించుకుందాం.

**"అజ్ఞానమే అసలైన బానిసత్వం":**

'విద్య లేనివాడు వివేకాన్ని కోల్పోతాడు.వివేకం లేనివాడు అభివృద్ధికి దూరమవుతాడు' అన్నది పూలే సూక్తి. సమాజంలో మూఢనమ్మకాలు ఎలా పుడతాయి? మనిషి ఆలోచనా శక్తిని కోల్పోయినప్పుడు, ప్రశ్నను చంపేసినప్పుడు అశాస్త్రీయత రాజ్యం ఏలుతుంది. పూలే కాలంలో దళితులు, మహిళలు చదువుకు దూరంగా ఉండాలనే మూఢాచారాన్ని ఆయన తీవ్రంగా వ్యతిరేకించారు. అగ్రవర్ణాల అహంకారాన్ని, పురాణాల పేరుతో సాగే దోపిడీని ఎదిరించడానికి ఆయన సత్యశోధక్ సమాజ్'(సత్య అన్వేషకుల సమాజం) స్థాపించారు.దిని ద్వారా ఎంతో మంది ప్రజలను చైతన్యం చేశారు. "ఆచారాల సంస్కరణ – హేతుబద్ధత": పూలే కేవలం మాటలకే పరిమితం కాలేదు. మూఢనమ్మకాల పేరుతో జరిగే ఖర్చుతో కూడిన ఆచారాలను ఆయన నిరసించారు. బ్రాహ్మణ పురోహితులు లేకుండా వివాహాలు జరిపించి, కొత్త సంప్రదాయానికి తెరలేపారు. "దేవుడిని ప్రార్థించడానికి మధ్యవర్తులు ఎందుకు?" అని ప్రశ్నించి, మతపరమైన మూఢత్వానికి హేతుబద్ధమైన సవాల్ విసిరారు. జంతు బలులు, అంటరానితనం వంటివి మతంలో భాగం కాదని, అవి కొందరు స్వార్థపరులు సృష్టించిన భ్రమలని ఆయన నిరూపించారు.

"మహిళా సాధికారత – మూఢత్వంపై పోరాటం": స్త్రీలను వంటింటికే పరిమితం చేయడం, వితంతువుల తలలు నీలాలు చేయించడం వంటి అమానవీయ ఆచారాలను పూలే తుదముట్టించారు. తన భార్య సావిత్రిబాయి పూలేను చదివించి, దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలిని చేయడం ద్వారా ఆచారాల కంటే మానవత్వం గొప్పదని చాటారు. అంటరాని వారు తాగునీరు తాగకూడదనే మూఢాచారాన్ని బద్దలు కొడుతూ, తన ఇంటి వాటర్ ట్యాంకును అందరికీ తెరిచి ఉంచిన సాహసి ఆయన.

**"నేటి సమాజానికి పూలే స్ఫూర్తి":**

నేటి ఆధునిక కాలంలో కూడా మతం, కులం, బాబాల పేరుతో జరుగుతున్న మూఢాచారాలను అరికట్టడమే పూలేకు మనం ఇచ్చే అసలైన నివాళి. సైన్స్ అండ్ టెక్నాలజీ పెరుగుతున్నా, మనుషుల మెదళ్లలో ఇంకా మౌఢ్యం తొలగకపోవడం విచారకరం. 'మూఢనమ్మకాల నిర్మూలన సంఘం' బాధ్యునిగా నా పిలుపు ఏంటంటే.. ప్రతి ఇంట్లోనూ పూలే చూపిన 'సత్య శోధన' జరగాలి. గుడ్డిగా నమ్మడం మాని, శాస్త్రీయంగా ఆలోచించడమే దేశ ప్రగతికి మార్గం,ప్రతి ఒక్కరూ మూడ నమ్మకాలని ప్రశ్నించాలి. సైన్సు వైపు అడుగులు వేస్తూ జీవించాలి.యాదాద్రి భువనగిరి జిల్లా మూడ నమ్మకాల నిర్మూలన సంఘం రాష్ట్ర యూత్ జాయింట్ సెక్రటరీ గుర్రాల నాగరాజు.

## పర్యవేక్షిస్తారు, పరిశీలిస్తారు పనులు మాత్రం ప్రారంభించరు

# మైదానాన్ని తలపిస్తున్న తటాకాలు

### అనాలోచిత, అవినీతి నిర్ణయాలు ప్రజలకు గుదిబండగా మారుతుంది



గుర్రపు డెక్కతో నిండిపోయిన చందనా చెరువు



మైదానాన్ని తలపిస్తున్న మంత్రాల చెరువు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)** బాలాపూర్ మండల పరిధిలోని మంత్రాల చెరువు, చందన చెరువులో గుర్రపు డెక్క విస్తరించి పూర్తిగా చెరువులను ఆక్రమించింది. చెరువుల సుందరీకరణకు కోట్లు ఖర్చుపెట్టిన ప్రయోజనం మాత్రం శూన్యంగా కనిపిస్తోంది. సుందరీకరణ, మరమ్మతుల పేరిట కోట్ల నిధులు ఖర్చుపెట్టిన క్షేత్రస్థాయిలో చెరువుల పరిస్థితి మాత్రం అధ్వానంగానే ఉంది. సుందరీకరణ మాటుంచి అసలు చెరువుల మానుగడే ప్రశ్నార్థకంగా మారుతోంది, చెరువులో పేరుకుపోయిన గుర్రపు డెక్క, వ్యర్థాల తొలగింపు ముందుకు సాగడం లేదు, దీంతో చెరువులో పచ్చదనం పరిచినట్లుగా గుర్రపు డెక్క పేరుకుపోయి దుర్వాసనతో దోమలతో స్థానిక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. చెరువుల్లో, కుంటల్లో గుర్రపు డెక్క తొలగించే విషయాన్ని పట్టించుకోకుండా పైపై పనులు చేస్తూ చేతులు దులిపేసుకుంటున్నారు అధికారులు. ప్రభుత్వ ఆధ్వర్యంలో చేపట్టే శానిటేషన్, సిసి రోడ్లు, విద్యుత్ లైన్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణాలు, పాలనకు సంబంధించిన పనులపై అధికారుల నిర్లక్ష్యం, ప్రజలకు ప్రశ్నించే పట్టింపు లేకపోవడంతో కోట్లు వెచ్చించి చేపట్టే అభివృద్ధి పనులు ప్రజలకు ఉపయోగంలోకి రాకపోగా తిరిగి ప్రభుత్వానికి ఆర్థికంగా భారంగా మారుతున్నాయి. దీంతో ప్రభుత్వాలు అదనపు ఖర్చులకు ప్రజలపై మరింత ఆర్థిక భారం మోపడంతో మధ్యతరగతి కుటుంబాలు మరింత ఆర్థిక దోపిడీకి గురవుతున్నాయి, దీనికి ఉదాహరణ గతంలో మీర్పేట్ కార్పొరేషన్ లో భారీగా పెంచిన ఇంటి పన్నులు ఉదాహరణగా నిలుస్తుంది. దీనికి ప్రధాన కారణం ప్రభుత్వం చేపట్టే ప్రతి పనుల్లో నిర్లక్ష్యం, అవినీతి, పర్యవేక్షణ లోపం ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. ప్రభుత్వ ఉద్యోగులు రాజ్యాంగం కల్పించిన అధికారాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని పాలన చేసినప్పుడే రాజ్యాంగ లక్ష్యాలు సాధ్యమై ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతాయి .

# ఉద్యోగాల పేరుతో కోట్ల రూపాయలు మోసం.... ముగ్గురు అరెస్ట్....



మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిరుద్యోగ యువతకు సాఫ్ట్వేర్ ఉద్యోగాలు, శిక్షణ, మంచి జీతాలు ఇప్పిస్తామని నమ్మబలికి కోట్ల రూపాయలు వసూలు చేసి మోసాలకు పాల్పడిన కేసులో ప్రధాన నిందితుడు ఎరుకుల మహేశ్‌తో పాటు షేక్ నజీర్‌బాషా, కురపాటి ఉదయలక్ష్మిని పోలీసులు అరెస్ట్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, నిందితుల వద్ద నుంచి రెడ్‌మీ నోట్ 14 ప్రో మొబైల్ ఫోన్, టీఎస్–07ఏఈ–5246 నంబర్ గల యమహా ఫసినో స్కూటీతో పాటు బ్యాంకు పాస్‌బుక్కులు, చెక్‌బుక్కులు, విజిటింగ్ కార్డులు, ఐడీ కార్డులు, క్యామెల్–క్యూ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్‌కు సంబంధించిన రబ్బర్ స్టాంపులు, లెటర్‌హెడ్లు తదితర పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం, జనగామకు చెందిన మహేశ్ 2019 నుంచి 2024 వరకు పలు సంస్థల్లో పనిచేసిన అనుభవంతో ఉద్యోగార్థులను తప్పుడు హామీలతో ఆకర్షించి డబ్బులు వసూలు చేసే అక్రమ విధానాన్ని గమనించి, అదే తరహాలో 2024 ఆగస్టు 30న కూకట్‌పల్లిలోని మంజీరా ట్రినిటీ కార్పొరేట్ భవనంలో క్యామెల్–క్యూ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం మాధాపూర్‌లో మరో రెండు శాఖలు ప్రారంభించి, ఇతర నిందితుల సహకారంతో అభ్యర్థుల నుంచి ఒక్కొక్కరికి రూ.80 వేల నుంచి రూ.1.80 లక్షల వరకు వసూలు చేసి, కొందరి వద్ద రూ.3 లక్షల వరకు కూడా తీసుకున్నట్లు గుర్తించారు. మొత్తంగా సుమారు 452 మంది సంస్థలో చేరగా, వారిలో చాలామంది నుంచి డబ్బులు వసూలు చేసినట్లు, ఇప్పటివరకు దాదాపు రూ.5 కోట్ల వరకు అక్రమంగా సేకరించినట్లు దర్యాప్తులో తేలిందని పోలీసులు వెల్లడించారు. శిక్షణ, ఉద్యోగాలు, జీతాలు ఇస్తామని చెప్పి కొంతకాలం తర్వాత జీతాలు చెల్లించకపోవడంతో పాటు చెల్లించిన డిపాజిట్లు కూడా తిరిగి ఇవ్వకుండా సంస్థ మూసివేసి పరారైనట్లు ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. ఈ కేసులో ఏ2 రాంబాబు, ఏ3 షరీఫ్, ఏ5 శ్రీకాంత్‌రెడ్డి, ఏ6 మహిత, ఏ7 ఝాన్సీ, ఏ8 ప్రభాకర్, ఏ10 అబ్దుల్ రహీమ్ పరారీలో ఉన్నారని, వీరిపై మాధాపూర్ పోలీస్ స్టేషన్‌లో మరో రెండు కేసులు, ఏ1పై కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్‌లో మరో కేసు కూడా ఉన్నట్లు పేర్కొన్నారు. మరింత దర్యాప్తులో ఇంకా బాధితులు బయటపడే అవకాశం ఉందని, మోసం చేసిన మొత్తం కూడా మరింత పెరిగే అవకాశం ఉందని పోలీసులు తెలిపారు. అరెస్టైన నిందితులను న్యాయస్థానంలో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించనున్నట్లు వెల్లడించారు. ఏసీపీ చి. శ్రీధర్ పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ డి. కృష్ణమోహన్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ డి. విజయ్‌నాయక్, ఎస్ఐ కె. బాలరాం, ఎస్ఐ చ. సంతోష్‌కుమార్ తదితరులు ఈ కేసును ఛేదించినట్లు అధికారులు తెలిపారు.



# ఖరీఫ్ సీజన్లో కూడా యూరియా యాప్ ద్వారానే యూరియా పంపిణీ

## మండల వ్యవసాయ అధికారి ఎస్ శ్రీనివాసులు



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 10:** యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు ఎరువుల సరఫరాను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు "యూరియా బుకింగ్ యాప్" ద్వారా యూరియా పంపిణీ కొనసాగుతోంది. గత యాసంగి సీజన్‌లో జిల్లాలో యూరియా బస్తాల పంపిణీ యాప్ ద్వారా ప్రారంభించబడినది.రాబోయే ఖరీఫ్ 2026 సీజన్‌లో కూడా ఈ యాప్ ద్వారా యూరియా పంపిణీ కొనసాగించబడుతుంది.ఈ నేపథ్యంలో రైతులు తమ మొబైల్ నంబర్‌ను అప్డేట్ చేసుకునే అవకాశం కల్పించబడింది. మొబైల్ నంబర్ మార్పు కోరుకునే రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారి(ఏఈఓ)ను సంప్రదించి తమ మొబైల్ నంబర్‌ను అప్డేట్ చేసుకోవచ్చునని అన్నారు. జిల్లాలో పనిచేస్తున్న అందరూ ఏడీఏలు, ఎంఏఓలు మరియు ఏఈఓలు రైతులకు విస్తృత ప్రచారం నిర్వహించి, 20-04-2026 లోపు వారి పరిధిలో ఉన్న రైతుల మొబైల్ నంబర్ అప్డేట్ అయ్యేలా చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించడమైనదని తెలిపారు. రైతులు యూరియా బుకింగ్ యాప్ ద్వారా ఎరువులు పొందాలంటే, ప్రస్తుత మొబైల్ నంబర్ తప్పనిసరిగా యూరియా యాప్ లో నమోదు అయి ఉండాలి. మొబైల్ నంబర్ అప్డేషన్‌కు చివరి తేదీ 20-04-2026 గా నిర్ణయించబడింది. కాబట్టి, అందరూ రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని, తమ మొబైల్ నంబర్‌ను తప్పనిసరిగా అప్డేట్ చేసుకోవలసిందిగా యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ అధికారి పి వి రమణారెడ్డి పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో కోరడమైనది అని మండల వ్యవసాయ అధికారి ఎస్ శ్రీనివాసులు పత్రికల వారితో మాట్లాడుతూ తెలిపారు.

# ప్రజా ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకుంటుంది

- ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత నేతన్నలదే... • నేతన్న లకు నేను అండగా ఉంటా...
- నేతన్నల భీమా పథకం చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే... • ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





**గట్టుప్పల్,ఏప్రిల్ 10, క్రైమ్ మిర్రర్ :** ప్రజా ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకుంటుందని,నాగరిక ప్రపంచంలో ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన ఘనత నేతన్నలదేనని మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో చేనేత రుణమాఫీ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని వారి చేతుల మీదుగా చేనేత రుణమాఫీ పథకం కింద 140 మంది చేనేత కార్మికులకు1 కోటి 10 లక్షల 75 వేల రూపాయల చెక్కులను, అలాగే నేతన్నల బీమా పథకం కింద 7 గురు వ్యక్తులకు 35 లక్షల విలువ చేసే చెక్కులను వారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ...తన చిన్ననాటి నుండి చేనేత కార్మికుల సమస్యలపై అవగాహన ఉందన్నారు.తమ స్వ గ్రామంలో చేనేత వాళ్లతో కలిసిమెలిసి జీవించేవాళ్లమని గుర్తు చేసుకున్నారు. నేటి కాలంలో టెక్నాలజీ పెరిగి మరమగ్గాలు వచ్చిన తర్వాత నేతన్న లకు కష్టాలు పెరిగాయని ఆవేదన వ్యక్తం చేశారు.నాగరిక ప్రపంచంలో ప్రజల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టిన ఘనత నేతన్నలదేనని కొనియాడారు.బట్టలు నేస్తున్న నేతన్నల జీవితాలు అంతంతమాత్రంగా ఉంటే.. అవి అమ్మి సొమ్ము చేసుకుంటున్నా వాళ్ళ జీవితాలు మాత్రం చాలా బాగున్నాయన్నారు.మరోమారు చేనేత కార్మికుల సమస్యలపై అధ్యయనం చేసి ఒక నివేదిక తయారు చేసుకొని నేతన్నలను తీసుకొని ముఖ్యమంత్రి దగ్గరికి వెళ్తానని తెలిపారు.పేదరికంలో ఉండి చేనేత వృత్తి పైన ఆధారపడి జీవిస్తున్న నేతన్నల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజా ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకుంటుందని ధైర్యం చెప్పారు.నేతన్నల సమస్యలు తీర్చే వరకు నేను మీ వెంట ఉంటానని అన్నారు. గట్టుప్పల్ మండల ఏర్పాటు తన రాజీనామా పుణ్యమేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత సంఘ నాయకులు, చేనేత కార్మికులు, తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తుంది




**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మండలం నాదర్గుల్ గ్రామ పరిధిలోని సర్వే నెం. 613 (119)లో ఉన్న కాసువాగు భూముల సమస్యపై రైతులు నిర్వహిస్తున్న వంటావార్పు ధర్నా కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా హాజరై తమ సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. ఈ కార్యక్రమం పేద రైతుల న్యాయమైన హక్కుల కోసం సాగుతున్న పోరాటానికి ప్రతీకగా నిలిచింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ఇందిరమ్మ పాలనలో పేద రైతులకు ప్రభుత్వ భూములను కేటాయించి వారి జీవనోపాధిని స్థిరపరిచిన విషయాన్ని గుర్తుచేశారు. దాదాపు 150 మంది నిరుపేద రైతులు 373 ఎకరాల కాసువాగు భూమిని ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ సుమారు 800 మంది కుటుంబ సభ్యుల జీవనాధారంగా మార్చుకున్నారని, ఈ భూములు వారికి జీవనాధారంగా మారినట్టు పేర్కొన్నారు. అయితే 2014లో ఈ భూములను కొంతమంది ప్రభావశీలుల పేర్లపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని, 2016లో మ్యూటేషన్ కూడా పూర్తిచేసినట్లు ఆరోపించారు. అనంతరం రైతులను బెదిరింపులకు గురిచేస్తూ రౌడీలు, బౌన్సర్ల సహాయంతో సాగును అడ్డుకున్నారని, ఈ వ్యవహారంలో అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వంలోని ప్రముఖ నాయకులు, మాజీ మంత్రి మరియు ప్రస్తుత ఎమ్మెల్యే పాత్రపై రైతులు తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రైతులు పలుమార్లు స్థానిక ఎమ్మెల్యేను ఆశ్రయించినప్పటికీ న్యాయం లభించలేదని, భూముల చుట్టూ అక్రమంగా షెడ్లు నిర్మించినా చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని, పదేళ్ల టీఆర్ఎస్ పాలనలో పేద రైతులకు తీవ్ర అన్యాయం జరిగి, వారిని రోడ్డుపైకి తెచ్చిన పరిస్థితి ఏర్పడిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాసువాగు రైతులు మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి ని కలిసి తమ సమస్యలను వివరించగా, ఆయన పూర్తిగా వినిపించి పేదల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని, తప్పకుండా న్యాయం జరుగుతుందని హామీ ఇచ్చారని తెలిపారు.

# కొండాపూర్ అంగన్వాడీలో ఘనంగా 'పోషణ్ పక్వాడా'



**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** మేడిపల్లి మండలం కొండాపూర్ అంగన్వాడీ కేంద్రంలో సీడీపీఓ మమత ఆధ్వర్యంలో, సర్పంచ్ యాగండ్ల సంజన శ్రీనివాస్ అధ్యక్షతన 'పోషణ్ పక్వాడా' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా 'అమ్మమ్మ-నానమ్మ కథలు' చెబుతూ పౌష్టికాహారం ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. 0-6 ఏళ్ల వయసులో పిల్లల మెదడు అభివృద్ధి వేగంగా ఉంటుందని, తల్లులు వారి ఎదుగుదలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, స్థానికంగా దొరికే ఆకుకూరలు, కూరగాయలతో పౌష్టికాహారం అందించాలని అధికారులు సూచించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మి శంకర్, పంచాయతీ కార్యదర్శి ఇషాక్, సూపర్ వైజర్ షైనీ మాథ్యూ, ఏఎన్ఎం ఊర్మిళ, అంగన్వాడీ టీచర్ రేణుక, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిగూడెం ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంఎల్ఏ



మునుగోడు క్రైమ్ మిర్రర్ :లక్ష్మీదేవిగూడెం ప్రాథమిక పాఠశాలనుఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సందర్శించారు. పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని, పాఠశాల విస్తీర్ణం కేవలం 450 చదరపు గజాలు మాత్రమే ఉన్నది కావున ఎక్కువ విస్తీర్ణంలో పాఠశాలకు నూతన భవనాన్ని నిర్మిస్తానని తెలియజేయడం జరిగింది. పాఠశాల విద్యార్థులతో సరదాగా కాసేపు మాట్లాడి,విద్యార్థులు పాడిన పాటలను శ్రద్ధగా విని చాలా ఆనందించారు, పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను చూసి అదనంగా ఇద్దరు ఉపాధ్యాయులను నియమిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మునుగోడు గ్రామ సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహా గౌడ్, ఉప సర్పంచ్ ఉప్పునూతల సుగుణమ్మ యాదయ్య , వార్డ్ మెంబర్లు, ఆంజనేయ స్వామి గుడి కమిటీ, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు

# లింగోజిగూడెంలో స్మశాన వాటికను పరిశీలించిన చైర్పర్సన్



**వార్డు ప్రజల సమస్యలను పరిష్కరిస్తా...**

**చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్**

**చౌటుప్పల్, ఏప్రిల్ 10, క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామం మూడో వార్డులో దీర్ఘకాలంగా వేధిస్తున్న స్మశాన వాటిక కొరతను తీర్చేందుకు మూడో వార్డు కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, వార్డు నాయకులు మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకువెళ్లగా ఇందులో భాగంగా శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ మోగదాల పావని రమేష్ గౌడ్ సంబంధిత స్థలాన్ని నాయకులతో కలిసి పరిశీలించారు. స్థల పరిశీలన అనంతరం చైర్పర్సన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రజా అవసరాలకు అనుగుణంగా అన్ని సౌకర్యాలతో కూడిన స్మశాన వాటిక ఏర్పాటుకు తక్షణ చర్యలు చేపడతామని ఆమె హామీ ఇచ్చారు.స్థల సేకరణతో పాటు నిధుల మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ పల్లె లావణ్య సురేందర్ రెడ్డి, వార్డు అధ్యక్షులు పర్నె శివారెడ్డి, మాజీ కౌన్సిలర్ బండమీది మల్లేష్, కొమ్ము లక్ష్మయ్య, గ్రామ ఉపాధ్యక్షులు ఎర్రగోని నవీన్, మందోరి మహేష్, కార్యదర్శి బోసి బాబు, తీగల రాజు, బాతురాజు శివ,బబ్లు తదితరులు పాల్గొన్నారు.

# జిఎస్టి ఇన్స్పెక్టర్ గా ఏలే సుభాష్ చంద్రబోస్



**సంస్థాన్ నారాయణపూరశీ, ఏప్రిల్ 10(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరశీ మండల చెందిన ఏలే నరసింహ- పారిజాతల కుమారుడు ఏలే సుభాష్ చంద్రబోస్ మొన్న జరిగిన జిఎస్టి ఇన్స్పెక్టర్ పరీక్షా ఫలితాలలో లెవెల్ 7 లో ఎంపికయ్యాడు. ప్రస్తుతం సుభాష్ చంద్రబోస్ కేంద్ర రక్షణ శాఖ భాగంలో ఆడిటింగ్ సెక్షన్లో గత సంవత్సరం ఉద్యోగం సాధించి. ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే ఉన్నత ఉద్యోగం కొరకు పరీక్షలను రాసి జీఎస్టీ ఇన్స్పెక్టర్ గా ఎంపికయ్యాడు గతంలో కూడా సుభాష్ చంద్రబోస్ రెండు మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. నారాయణపురం చేనేత ముద్దుబిడ్డ సుభాష్ చంద్రబోస్ జిఎస్టి ఇన్స్పెక్టర్ గా ఎంపిక అవడం పట్ల నారాయణపురం గ్రామానికి గర్వకారణశీ అని అన్నారు.

# ఫ్రీడం పార్క్ లో సీనియర్ సిటిజన్స్ కు బెంచెస్ ఏర్పాటు

**బాలాజీ నగర్ హౌసింగ్ బోర్డు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సాధు ప్రతాపరెడ్డి**




**కూకట్ పల్లి, ఏప్రిల్ 10 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్ లో గల ఫ్రీడమ్ పార్క్ లో సీనియర్ సిటిజన్స్ కూర్చోవడానికి వీలుగా ఉండేందుకు బాలాజీ నగర్ హౌసింగ్ బోర్డు కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సాధు ప్రతాపరెడ్డి తన సొంత నిధులతో బెంచెస్ ను శుక్రవారం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ పార్క్ లో వచ్చి కూర్చోడానికి వీలుగా బెంచెస్ సౌకర్యవంతంగా ఉన్నాయి అని హర్షం వ్యక్తశీ చేశారు. మేము అడగ్గానే మా కోసం బెంచెస్ డొనేట్ చేసినందుకు కాలనీ అధ్యక్షుల సాధు ప్రతాపరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.


**క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్సైట్కు**

**కంటెంట్ రైటర్లు కావలెను**

**సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం**



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.

క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.

తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.

న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.

స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.

సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.

సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.

**9393929595**

# ఖజానాలో కష్టమున్నా.. సంక్షేమంలో రాజీ లేదు!

-ఆర్థిక పరిస్థితులు క్లిష్టంగా ఉన్నా పేదల పథకాలు ఆగవు : మంత్రి పొంగులేటి స్పష్టీకరణ





**క్రైమ్ మిర్రర్ నేలకొండపల్లి:** రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గడ్డుగా ఉన్నప్పటికీ, నిరుపేదల సంక్షేమం విషయంలో ప్రభుత్వం ఎక్కడా వెనకడుగు వేయబోదని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. శుక్రవారం ఆయన నేలకొండపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి మాట్లాడుతూ.. "ప్రజల దీవెనలతో ఏర్పడిన ఈ ప్రజా ప్రభుత్వంలో పేదల వైద్యం, విద్యకు పెద్దపీట వేస్తున్నాం. రాష్ట్ర ఖజానాపై ఆర్థిక భారం ఉన్నా సరే.. ఇందిరమ్మ ఇండ్లు, ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి హామీలను తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నాం" అని పేర్కొన్నారు.కోనాయిగూడెంలో రూ. 34 లక్షల వ్యయంతో తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహ పాఠశాల, జూనియర్ కళాశాల భవన మరమ్మతు పనులకు శంకుస్థాపన చేశారు. నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి కల్పించడం ప్రభుత్వ బాధ్యతని, విద్యా సంస్థల బలోపేతానికి నిధుల కొరత లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

**సొంతింటి కల నెరవేరుస్తాం**

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి మొదటి విడతలో 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, ఏప్రిల్ ఆఖరు లేదా మే మొదటి వారంలో రెండో విడత మంజూరు ప్రక్రియ ప్రారంభమవుతుందని వెల్లడించారు. అర్హులైన ప్రతి నిరుపేదకూ మూడు విడతల్లో పక్కా ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. ?నాచేపల్లిలో: రూ. 23 లక్షలతో ఎస్సీ కాలనీలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ?నాచేపల్లి గ్రామంలో మొత్తంగా రూ.2.69 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు మంత్రి వివరించారు. ఈ పర్యటనలో భాగంగా 132 మంది బాధితులకు రూ.45.66 లక్షల విలువైన చెక్కులను, అలాగే 27 మందికి కల్యాణలక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు. రైతులకు భరోసా కల్పిస్తూ ఇప్పటికే 25 లక్షల మందికి రుణమాఫీ చేశామని గుర్తు చేశారు. ?అదేవిధంగా మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు.పలువురి బాధిత కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్,తహసీల్దార్ రాంప్రసాద్,ప్రజా ప్రతినిధులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్టాటిస్టిక్స్ నేర్చుకుంటే చదువులోనే కాదు...

# జీవితంలో కూడా ఉపయోగం

### కేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్ ముగింపు




**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 10:** విద్యార్థులు స్టాటిస్టిక్స్ సబ్జెక్టును నేర్చుకోవడం ద్వారా మార్కులు సాధించడమే కాకుండా నిత్యజీవితంలో కూడా ఎంతో ఉపయోగపడుతుందని సెంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీస్ విజిటింగ్ ప్రొఫెసర్ ఎస్.ఇంద్రకాంత్ పేర్కొన్నారు.కేఎన్ఎమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన 'బేసిక్ స్టాటిస్టిక్స్ ఇన్ టీచింగ్ ఆఫ్ ఎకనామిక్స్' అనే అంశంపై రెండు రోజుల జాతీయ వర్క్‌షాప్ శుక్రవారం ముగిసింది.రెండవ రోజు కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అర్థశాస్త్ర విభాగం అసోసియేట్ ప్రొఫెసర్, రిసోర్స్ పర్సన్ చిట్టెడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఫ్రీక్వెన్సీ, క్యూమిలేటివ్ ఫ్రీక్వెన్సీ వంటి స్టాటిస్టిక్స్ అంశాలపై అధ్యాపకులకు విస్తృతంగా వివరణ ఇచ్చారు. స్కూల్ విద్య నుంచి ఉన్నత విద్య వరకు విద్యార్థులు ప్రత్యేక ఆసక్తితో స్టాటిస్టిక్స్ నేర్చుకోవాలని సూచించారు.ముగింపు కార్యక్రమంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ ఎస్.ఇంద్రకాంత్ అధ్యాపకులను ఉద్దేశించి మాట్లాడుతూ టైమ్ సిరీస్ అనాలిసిస్ పై ప్రత్యేక తరగతి నిర్వహించి అవసరమైన మెటీరియల్ అందజేశారు. గతంలో కొద్ది మంది మాత్రమే చదివే సబ్జెక్టుగా ఉన్న స్టాటిస్టిక్స్ ప్రస్తుతం సోషల్ సైన్సెస్, సైకాలజీ, లిటరేచర్ వంటి అనేక శాస్త్రాల్లో విస్తృతంగా ఉపయోగపడుతోందన్నారు. చదువు లేని వారు కూడా రోజువారీ జీవితంలో తెలియకుండానే స్టాటిస్టిక్స్‌ను ఉపయోగిస్తున్నారని వివరించారు.ఈ సందర్భంగా కళాశాల అర్థశాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ గుమ్మడి నరేష్ ఆధ్వర్యంలో వరుసగా క్వాంటిటేటివ్ టెక్నిక్స్, స్టాటిస్టిక్స్ అంశాలపై అధ్యాపకులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకు ప్రొఫెసర్ ఇంద్రకాంత్ అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ భీమార్జునరెడ్డిని కూడా ప్రశంసించారు.వర్క్‌షాప్‌కు లంచ్ స్పాన్సర్ చేసిన గాయత్రి రైస్ ఇండస్ట్రీస్ యజమాని ముత్యాల బాబురావు మాట్లాడుతూ కళాశాల నిర్వహించే అకాడమిక్ కార్యక్రమాలకు తమ వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ భీమార్జునరెడ్డి మాట్లాడుతూ రెండు రోజుల శిక్షణలో పాల్గొన్న అధ్యాపకులను అభినందించారు. భవిష్యత్తులో కూడా కేఎన్ఎమ్ కళాశాల నిర్వహించే కార్యక్రమాలకు ఇదే ఉత్సాహంతో హాజరు కావాలని తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన అధ్యాపకులకు సూచించారు.వర్క్‌షాప్‌ను విజయవంతంగా నిర్వహించిన డైరెక్టర్ డాక్టర్ గుమ్మడి నరేష్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉన్నత విద్యా మండలి రిసోర్స్ పర్సన్ నంద్యాల శేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బాటసారుల దాహార్తిని తీర్చేందుకు మజ్జిగ కేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయం

### చలివేంద్రం ఏర్పాటు కేవలం సేవ కాదు ఇది ప్రతి ఒక్కరి బాధ్యత

### టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్





**కూకట్ పల్లి, ఏప్రిల్ 10 (క్రైమ్ మిర్రర్) :** ఒక గ్లాస్ నీరు ఇవ్వడం ఒక జీవితాన్ని నిలబెట్టడం అని, చలివేంద్రం ఏర్పాటు కేవలం సేవ కాదు ఇది మన బాధ్యత ఇది కేవలం కార్యక్రమం కాదు ఇది మన సంస్కారం అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. వేసవి ని దృష్టిలో పెట్టుకుని "ప్రజల దాహం తీర్చేందుకు ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్వారీ శశిధర్ ఆధ్వర్యంలో ఎల్లమ్మబండ, పీజేఆర్ నగర్, ఆల్విన్ కాలనీ లాస్ట్ బస్ స్టాప్ నందు ఏర్పాటు చేసిన చల్లని తాగునీరు (చలివేంద్రాన్ని) మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్ నాయకులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి డివిజన్లలో ఒక చలివేంద్రం ఏర్పాటు ద్వారా వేసవి ఎండలు తీవ్రంగా ఉన్నప్పుడు, ఒక్క గ్లాస్ చల్లని నీరు కూడా ప్రాణాలను కాపాడగలదని అన్నారు. అలాంటి సమయంలో ఏర్పాటు చేసే చలివేంద్రం అనేది దాహంతో అలమటించే వారికి ఒక చిన్న ఆశ్రయం, ఒక గొప్ప ఉపశమనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవి, కట్ల శేఖర్ రెడ్డి, నర్సింగ్ రావు, రెహ్మాన్, సంగమేష్, వాసు, శివ, ప్రభాకర్, గోపాల్, నవాజ్, పాండు, దేవ, వాసుదేవరావు, శ్రీనివాస్ గౌడ్, బాల స్వామి, బొర్రా నాగేశ్వర్ రావు, దేవ, రఫీక్, శ్రీను, ఆంజనేయులు, వీరేష్ చారి, రాంరెడ్డి, అబ్దుల్, కలీల్, షంషు, నరేష్, రాము, మగ్దుం, రామయ్య, మూర్తి, డేవిడ్ రాజు, వెంకటేష్, వెంకట్ రావు, ఏడుకొండలు, శేఖర్, సురేష్, రమేష్, రాజ్ కుమార్, మహేష్, నరేందర్, గుడ్ల శ్రీను, తెనాలి పంతులు, ఎస్ రాములు, ఎం రవి, నాగయ్య గౌడ్, సూరి బాబు, మురళి, మున్నా భాయి, గోపి, శ్రీనివాస్, శేఖర్, కృష్ణ, జైరామ్, మధు, లక్ష్మణ్, గౌరీ శంకర్, మహేష్, సురేష్, రమేష్, మహిళలు శిరీష సత్తూర, దుర్గా తదితరులు పాల్గొన్నారు.



# నెలాఖరుకు 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశానికి సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### వేగంగా నిర్మాణ పనులు జరిగేలా చర్యలు చేపట్టాలి

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** జిల్లాలో నెలాఖరుకు 10 వేల ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని, ఈ దిశగా ప్రణాళికాబద్ధ కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి, ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, హౌజింగ్ అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 10 వేల ఇండ్లు గృహప్రవేశాలకు లక్ష్యంగా కార్యాచరణ చేసినట్లు తెలిపారు. అధికారులు లబ్ధిదారులకు అన్నివిధాల సహాయ సహకారాలు అందించి, లక్ష్యసాధనకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో 9,199 ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ లు వేసినట్లు, 2,018 ఫినిషింగ్ పూర్తయినట్లు కలెక్టర్ అన్నారు. ఇట్టి ఇందిరమ్మ ఇండ్లలో 10 ఏప్రిల్ నాటికి 1,439 ఇండ్లు, 17 ఏప్రిల్ నాటికి 2,794 ఇండ్లు, 24 ఏప్రిల్ నాటికి 2,794 ఇండ్లు, 30 ఏప్రిల్ నాటికి మిగిలిన 2,973 ఇండ్లు గృహ ప్రవేశాలకు పకడ్బందీ కార్యాచరణ చేయాలన్నారు.జిల్లాలో మొదటి విడతగా 16,497 ఇందిరమ్మ ఇండ్లు మంజూరుచేసినట్లు కలెక్టర్ అన్నారు. ఇందులో 1,912 ఇండ్ల నిర్మాణం ఇంకనూ ప్రారంభించలేదని 2,520 ఇండ్ల నిర్మాణాలు పూర్తయి, గృహ ప్రవేశాలు జరగగా, మిగతా ఇండ్లు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు.వెలుగుమట్లలో మంజూరు చేసిన 311, వివిధ మండలాల్లో మంజూరు చేసిన 101 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన ప్రారంభించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. లబ్ధిదారులకు కావాల్సిన అన్ని సహాయ సహకారాలు అందించాలని, క్షేత్ర అధికారులు క్రియాశీలకంగా ఉంటూ, పనుల్లో రోజువారీ ప్రగతి ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అధికారులు నిరంతర సమీక్షలు చేస్తూ, పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలన్నారు.ఈ సమీక్ష లో హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లాలోని ఎంపిడిఓ లు, తహశీల్దార్లు, హౌజింగ్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య పనులపై చైర్మన్ ఆకస్మిక సమీక్ష

### మున్సిపల్ జవాన్లతో సమావేశం -- సమస్యలు తెలుసుకున్న సుధ బాలకృష్ణ



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 10: పట్టణ పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మున్సిపల్ చైర్మన్ చిలుకూరి సుధ బాలకృష్ణ మున్సిపల్ సిబ్బందికి సూచించారు.శుక్రవారం తెల్లవారుజామున మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయం సమీపంలో వివిధ వార్డులకు చెందిన మున్సిపల్ జవాన్లను ఆయన కలుసుకుని వారి పనితీరు, సమస్యలపై ప్రత్యక్షంగా సమీక్ష నిర్వహించారు. పట్టణ పరిశుభ్రత, పచ్చదనం, చెత్త సేకరణ విధానం, డ్రైనేజీ నిర్వహణ వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు.ప్రతి వార్డులో శుభ్రత పనులు సమయానికి జరుగుతున్నాయా లేదా అన్న విషయాన్ని పరిశీలిస్తూ పనుల్లో ఉన్న లోపాలను వెంటనే సరిదిద్దాలని సూచించారు. అలాగే మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అవసరమైన సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు.మిర్యాలగూడ పట్టణాన్ని మరింత శుభ్రంగా, పచ్చగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని చైర్మన్ సూచించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి మున్సిపాలిటీ నుంచి అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# 99 రోజుల ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలి

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించండి

## వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా చూడాలి

## పొన్నారం, క్యాతనపల్లిల్లో పనుల పరిశీలన: కలెక్టర్ కుమార్ దీపక్



**మందమర్రి, ఏప్రిల్ 10 (క్రైమ్ మిర్రర్) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణను జిల్లాలో లక్ష్యానికి అనుగుణంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన మందమర్రి మండలం పొన్నారం గ్రామంలో పర్యటించారు. గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, సి.సి. రోడ్లు, పారిశుద్ధ్య నిర్వహణ పనులను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిరుపేదల సొంతింటి కల నెరవేర్చడమే ధ్యేయంగా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని చేపట్టిందని కలెక్టర్ పేర్కొన్నారు. "లబ్ధిదారులు నిబంధనలకు లోబడి నిర్ణీత విస్తీర్ణంలోనే ఇళ్లు నిర్మించుకునేలా అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలి. ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న ఇసుకను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా చూడాలి" అని ఆయన సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని ఆదేశించారు. ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను విడివిడిగా సేకరించడం ద్వారా గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0 పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకుల నిర్మాణం, పైప్‌లైన్ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనుల పురోగతిపై మున్సిపల్ అధికారులతో సమీక్షించారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ పనుల్లో నాణ్యత పాటించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గొడిసెల సంధ్యారాణి, మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ జయంతి ఉత్సవాలు జయప్రదం చేయండి

## పాలకీడులో అంబేద్కర్ జయంతి గోడపత్రిక ఆవిష్కరణ

**క్రైమ్ మిర్రర్ , పాలకీడు :** ఈ నెల 14 న నేరేడుచర్లలో జరిగే అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని దిగ్విజయం చేయాలని పెరుమల్ల సతీష్ కోరారు. శుక్రవారం పాలకీడు మండల కేంద్రంలో గోడపత్రికలను విడుదల చేస్తూ పాలకీడు, గరిడేపల్లి, నేరేడుచర్ల మూడు మండలాలలోని అన్ని కులాలు అన్ని మతాలు అన్ని రాజకీయ పార్టీలు అన్ని ఉద్యోగ సంఘాలు విద్యార్థి సంఘాలు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నేరేడుచర్లలో రంగ రంగ వైభవంగా 14వ తారీఖున భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇప్పటివరకు కానీ విని ఎరుగని రీతిలో వినూత్నంగా అంబేద్కర్ జయంతి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందనీ కావున ప్రజలందరూ కూడా ఎక్కువ సంఖ్యలో అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రజలందరినీ ప్రార్థిస్తున్నామని అన్నారు . ఇట్టి కార్యక్రమంలో పగడాల మట్టేష్ ,శ్రీను , హరి నాయక్. వీరబాబు మధు ,సుందరయ్య,క్రాంతి కుమార్,సైదులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై కాన్వాయ్ ఆపి.. హమాలీలతో ముచ్చటించిన మంత్రి పొంగులేటి

## బుద్దారం వద్ద మానవీయత చాటుకున్న మంత్రి క్యాన్సర్ బాధితుడికి అండగా ఉంటానని భరోసా



**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తనలోని మానవీయ కోణాన్ని మరోసారి చాటుకున్నారు. ఆపదలో ఉన్నామన్న సామాన్యుడికి 'నేనున్నానంటూ' భరోసా ఇచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి మండల పర్యటన నిమిత్తం వెళ్ళి ఖమ్మం తిరిగి వస్తున్న మంత్రి బుద్దారం గ్రామం సమీపంలో రోడ్డుపై ధాన్యం తూకం వేస్తున్న హమాలీలను చూసి తన వాహనాన్ని ఆపారు.

**ఆత్మీయ పలకరింపు**

ప్రొటోకాల్ ఆడంబరాలు పక్కన పెట్టి నేరుగా హమాలీల వద్దకు వెళ్లిన మంత్రి వారితో కలిసి సరదాగా ముచ్చటించారు. "పనులు ఎలా జరుగుతున్నాయి? ఆదాయం సరిపోతుందా? ఇంట్లో అందరూ క్షేమమేనా?" అంటూ ప్రతి ఒక్కరినీ ఆత్మీయంగా పలకరించారు. మంత్రి స్వయంగా తమ వద్దకు వచ్చి పలకరించడంతో హమాలీలు ఆనందానికి లోనయ్యారు.

**నిమ్స్‌లో మెరుగైన వైద్యం అందిస్తాం**

ఈ సంభాషణలో భాగంగా ఓ హమాలీ తన సోదరుడు క్యాన్సర్‌తో పోరాడుతున్నాడని, వైద్యం చేయించుకోలేక అవస్థలు పడుతున్నామని తన ఆవేదనను మంత్రికి విన్నవించుకున్నాడు. ఆ మాట విన్న వెంటనే చలించిన మంత్రి.. "క్యాన్సర్ వ్యాధికి భయపడాల్సిన అవసరం లేదని, హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందేలా చూస్తానని" హామీ ఇచ్చారు. వైద్యానికి అయ్యే ఖర్చుల విషయంలో అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.

**ప్రజానాయకుడంటే ఇలాగే ఉండాలి**

క్షేత్రస్థాయిలో ప్రజల కష్టాలను స్వయంగా అడిగి తెలుసుకుని, తక్షణమే స్పందించిన మంత్రి పొంగులేటి తీరుపై హమాలీలు, స్థానికులు ప్రశంసల జల్లు కురిపించారు. సామాన్యుడి కష్టాన్ని గుర్తించే నాయకుడు ఉండటం తమ అదృష్టమని వారు హర్షం వ్యక్తం చేశారు.

# ఎన్నికల హామీ అమలు ప్రజల నీటి కష్టాలు తీరుస్తున్న సర్పంచ్



**జైపూర్, ఏప్రిల్ 10(క్రైమ్ మిర్రర్):** వేసవి కాలంలో ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను అధిగమించేందుకు పక్కా ప్రణాళికతో ముందడుగు వేస్తున్నట్లు కిష్టాపూర్ సర్పంచ్ దుర్గం మహేష్ తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలోని రుమ్మిపూర్ గ్రామంలో శుక్రవారం ఆయన నూతన బోరుబావి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రుమ్మిపూర్‌లోని మేదరివాడ, కుమ్మరివాడ,గౌండ్లవాడ ప్రాంతాల ప్రజలు గత కొన్నేళ్లుగా తాగునీటి కోసం పడుతున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం.. ఆయా వార్డుల్లో నీటి ఎద్దడిని నివారించేందుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. కొత్తగా వేస్తున్న బోరుబావికి మోటారు పంపును బిగించి, త్వరలోనే నీటి సరఫరాను క్రమబద్ధీకరిస్తామని సర్పంచ్ హామీ ఇచ్చారు. దీంతో ఆయా వాడల ప్రజలకు తాగునీటి కష్టాల నుంచి కొంతవరకు ఉపశమనం లభిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ చందుపట్ల పాపిరెడ్డి, ఉప సర్పంచ్ మయ శ్రీధర్, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్టీపీపీ పనులపై సమీక్ష

**జైపూర్, ఏప్రిల్ 10 (క్రైమ్ మిర్రర్) :** జైపూర్‌లోని సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ను తెలంగాణ రాష్ట్ర ఉప విద్యుత్ తనిఖీ అధికారి ఏ. రాజు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్టీపీపీ ఈడీ చిరంజీవి పూల మొక్కతో స్వాగతం పలికారు. ప్లాంట్‌లో నిర్మాణంలో ఉన్న 800 మెగావాట్ల నూతన విద్యుత్ యూనిట్‌కు సంబంధించిన ఎలక్ట్రికల్ విభాగ పనులను ఆయన పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యత ప్రమాణాలు, భద్రతా అంశాలపై అధికారులతో చర్చించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జీఎం నరసింహారావు, పీసీఎస్ ఒ ఓ అండ్ ఎం జీఎం మదన్ మోహన్, డీజీఎం (పర్సనల్) డి. కిరణ్ బాబు, ఎస్ఈ (ఎలక్ట్రికల్) ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి యజమాని మృతి చెందితే రూ.20 వేల సాయం



**మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 10:** మిర్యాలగూడ పట్టణంలోని అర్హులైన కుటుంబాలు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (ఎన్ఎఫ్బిఎస్) కింద కేంద్ర ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయానికి దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ తెలిపారు. ఇంటి యజమాని మరణించిన పక్షంలో ఆయా కుటుంబాలకు రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేస్తారని చెప్పారు. ఈ పథకానికి సంబంధించిన దరఖాస్తులను ఈ నెల 14వ తేదీ వరకు సమర్పించుకోవచ్చని ఆయన శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలోని స్వయం సహాయక సంఘాల మహిళలు, భవన నిర్మాణ కార్మికులు, రోజువారీ కూలీలు, రైస్ మిల్లుల గుమస్తాలు, శానిటేషన్ సిబ్బంది తదితరులు తెల్ల రేషన్ కార్డు కలిగి ఉండి, కుటుంబ యజమాని మరణించినట్లయితే ఈ పథకానికి అర్హులవుతారని తెలిపారు. అర్హత ఉన్న వారు గడువు లోపు దరఖాస్తులు సమర్పించి ప్రభుత్వ సహాయం పొందాలని మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్ కోరారు.



# ఒంగేటి లక్ష్మీలక్ష్మారెడ్డి కి శుభాకాంక్షల వెల్లువ

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ 62వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు ఒంగేటి లక్ష్మీ లక్ష్మారెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సిల్వేరి సాంబశివ. ఈ కార్యక్రమంలో ఒంగేటి లక్ష్మారెడ్డి, రఘునందన్ చారి, అత్తాపురం శ్రీనివాస్ రెడ్డి, మున్నా, రాళ్ల బండి కుమార్ గౌడ్, రిథున్ రెడ్డి, విజయ్, బొర్రా మాధవరెడ్డి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇతర రాష్ట్రాల ధాన్యంపై కట్టడి



మిర్యాలగూడ క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 10: మిర్యాలగూడ పట్టణం, మండల పరిధిలోని రైస్ మిల్లులకు ఇతర రాష్ట్రాల నుండి ధాన్యం రాకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. శుక్రవారం పౌరసరఫరాలు, రెవెన్యూ, మార్కెటింగ్, వ్యవసాయ, పోలీసు శాఖల సంయుక్త బృందాలు లారీలపై తనిఖీలు నిర్వహించాయి. ఈ చర్యల నేపథ్యంలో మిర్యాలగూడ మండలం పరిధిలోని కోదాడ--జడ్చర్ల జాతీయ రహదారిపై ఆలగడప టోల్ ప్లాజా, చెక్‌పోస్ట్ వద్ద లారీల రద్దీ భారీగా పెరిగింది. ధాన్యం లోడుతో వచ్చిన అనేక వాహనాలను అధికారులు ఆపి పరిశీలించడంతో కొంతసేపు వాహనాలు నిలిచిపోయాయి. ఇతర రాష్ట్రాల నుండి కొంతమంది వ్యాపారులు లారీలలో ధాన్యం తీసుకువచ్చి, మిల్లర్లు చెప్పిన ధరలకు అమ్మేస్తుండటంతో స్థానికంగా పండించిన ధాన్యానికి సరైన ధర దక్కడం లేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రైతులు అధికారులను కలిసి ఇతర రాష్ట్రాల ధాన్యం రాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రైతుల విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకున్న అధికారులు అప్రమత్తమై, మిర్యాలగూడ పరిధిలోని చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టారు. ఇతర రాష్ట్రాల నుండి అక్రమంగా ధాన్యం రవాణా జరిగితే చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపిడిఓ రాములు నాయక్



**ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్, ఏప్రిల్ 10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పారుపల్లి గ్రామం శుక్రవారం రోజు మండలాభివృద్ధిఅధికారి జె రాములు నాయక్ ఉపాధి హామీ పనులు జరుగుతున్న పని ప్రదేశానికి వెళ్లి పనులను పరిశీలించారు. అనంతరం కూలీలతో మాట్లాడుతూ వేసవికాలం ఎండలు ఎక్కువగా ఉంటున్నందున ఉదయం పూటనే వచ్చి పనులు పూర్తిచేసుకోవాలనీ అన్నారు. వడదెబ్బకు గురికాకుండా ఉండాలని సూచించారు. పలు అంశాలపై చర్చించి పలు సలహాలు సూచనలు చేశారు. వీరివెంటా ఉపాధి హామీ ఏపీఓ రమేష్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# అరైవ్ -అలైవ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతిజ్ఞ చేయించాలి...**

**రోడ్డు ప్రమాదాల నివారణపై విస్తృతంగా ప్రజలకు అవగాహన కల్పించాలి..**

**యాదాద్రి జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు**



యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 10, క్రైమ్ మ్ మిర్రర్: ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఈ నెల 13 నుండి 18వ తేదీ వరకు కొనసాగనున్న అరైవ్ -- అలైవ్ కార్యక్రమాలను జిల్లాలో సమిష్టి కృషి తో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీఅక్షాంక్ష్ యాదవ్ అన్నారు. శుక్రవారం పోలీస్ ఏ ఆర్ హెడ్ క్వాటర్స్ అరైవ్ -- అలైవ్ కార్యక్రమాలపై జిల్లా ఎస్పీ అక్షాంక్ష్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, అడిషనల్ ఎస్పీ లక్ష్మీనారాయణ,సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లడుతూ..రోడ్డు ప్రమాదాల పట్ల ప్రజల్లో చైతన్యాన్ని పెంపొందించేందుకు వీలుగా చేపట్టిన అరైవ్ -- అలైవ్ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాల్సిన గురుతర బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని సూచించారు. వార్డు సభ్యులు, సర్పంచ్ లు, కౌన్సిలర్లు సహా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులను, అన్ని వర్గాల వారిని భాగస్వాములు చేయాలని అన్నారు. 13వ తేదీన అన్ని గ్రామ పంచాయతీలలో సర్పంచ్ ల అధ్యక్షతన గ్రామ సభలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని ప్రజలతో ప్రతిజ్ఞ చేయించాలని సూచించారు. అదేవిధంగా రిటైర్డ్ టీచర్లు, డాక్టర్లు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, యువజన సంఘాల ప్రతినిధులతో కూడిన రోడ్ సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేసుకోవాలని, ఈ కమిటీలో కనీసం ముగ్గురు మహిళలకు ప్రాతినిధ్యం ఉండేలా చూడాలని అన్నారు. ఎక్కడైనా రోడ్ల పక్కన గుంతలు,పాడుబడిన బావులు ఉంటే పూడ్చివేయించాలని, ముళ్ళ పొదలు, పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాల సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణ కోసం ప్రతిజ్ఞ చేయించాలని తెలిపారు. 15వ తేదీన చిల్డ్రన్స్ రోడ్ సేఫ్టీ డేగా జరపాలని, 4 సంవత్సరాలు పైబడిన వయసు కలిగిన పిల్లలకు సైతం వాహనాలపై తీసుకెళ్ళే సమయంలో వారికి కూడా హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పక ధరించాల్సిన ఆవశ్యకత గురించి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. మైనర్ లు వాహనాలు నడపకూడదని, డ్రంకెన్ డ్రైవ్, ఓవర్ స్పీడ్ వంటి వాటి గురించి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ, ప్రజల్లో అవగాహన పెంపొందించాలని అన్నారు. స్కూల్ బస్సులు ఫిట్ నెస్ కలిగి ఉండేలా చూడాలన్నారు. 16 తేదీన అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో ఉద్యోగులు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి, తద్వారా వారు ప్రజలకు ఆదర్శంగా నిలిచేలా కృషి చేయాలన్నారు. అలాగే, వాహన డ్రైవర్లకు కంటి పరీక్షలు నిర్వహించాలని సూచించారు. 17 వ తేదీన శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని దిశా నిర్దేశం చేశారు రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాలలో తక్షణమే స్పందించి ప్రథమ చికిత్స ఎలా చేయాలి, క్షతగాత్రులను సత్వరమే సమీప ఆసుపత్రికి తరలించడం వంటి వాటి పై అవగాహన కల్పించాలన్నారు. 18వ తేదీన ట్రాఫిక్ నిబంధనలు ఉల్లఘించే వారిని గుర్తిస్తూ, వారికి కౌన్సిలింగ్ చేయాలని సూచించారు. ఈ నెల 16న మండల స్థాయిలో నిర్వహించే ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక సభల్లోనూ రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ప్రధాన కూడళ్ళలో మానవహారాలు జరపాలని సూచించారు. అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ జిల్లాలో అరైవ్ అలైవ్ కార్యక్రమాలు పూర్తి స్థాయిలో విజయవంతం అయ్యేలా అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, భువనగిరి డిఎస్పి రవీందర్, భువనగిరి ట్రాఫిక్ డిఎస్పి ప్రభాకర్ రెడ్డి, చౌటుప్పల్ డిఎస్పి మధుసూదన్ రెడ్డి, ట్రాన్స్పోర్ట్ అధికారులు ఇమ్రాన్, డిపిఓ శ్రీకాంత్, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ, ఇంటర్మీడియట్ అధికారి రమణి, ఆర్ అండ్ బి అధికారి సరిత సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆర్‌జీఐఏలో 4.6 కోట్ల విలువైన హైడ్రోపోనిక్ గంజాయి స్వాధీనం... ఇద్దరి అరెస్టు



గండిపేట(క్రైం మిర్రర్): రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం(ఆర్ జీఏఐ)లో అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై చేపటిన ఒక భారీ చర్యలో భాగంగా, హైదరాబాద్ కస్టమ్స్ ఎయిర్ ఇంటలిజెన్స్ యూనిట్(ఏఐయూ) అధికారులు మంగళవారం తెల్లవారుజామున థాయ్ ఎయిర్‌వేస్ వై?లట్ నెంబర్ టిజి--329లో బ్యాంకాక్ నుంచి వస్తున్న ఒక భారతీయ ప్రయాణికుడిని, ప్రవర్తనా పరిశీలన ఆధారంగా అదుపులోకి తీసుకున్నారు. అతని సామానును తనిఖీ చేయగా, ఆకుపచ్చని పదార్థాలు ఉన్న 22 వాక్యూమ్--సీల్డ్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఆ పదార్థాన్ని పరీక్షించగా ఎన్‌డిపిఎస్ చట్టం 1985 పరిధిలోకి వచ్చే మాదకద్రవ్యమైన హైడ్రోపోనిక్ గంజాయిగా నిర్ధారణ అయింది. పట్టుబడిన ఆ నిషేధిత సరుకు మొత్తం నికర బరువు 13.2 కిలోలు కాగా నిబంధనల ప్రకారం దానిని స్వాధీనం చేసుకున్నామన్నారు. బుధవారం జరిగిన తదుపరి ఆపరేషన్‌లో ప్రయాణికులకు ప్రయాణ ఏర్పాట్లు, లాజిస్టిక్స్, సూచనలు అందిస్తూ ఈ స్మగ్లింగ్ దందాను నడుపుతున్నాడని అనుమానిస్తున్న మరో వ్యక్తిని కూడా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. 2025--26 ఆర్థిక సంవత్సరంలో హైదరాబాద్ కస్టమ్స్ మొత్తం 160 కోట్ల హైడ్రోపోనిక్ గంజాయిను స్వాధీనం చేసుకోని ఇలాంటి కేసులకు సంబంధించిన 30 మందిని అరెస్టు చేశారు.

# యోగ సాధనను అలవాటు చేసుకుని ఆరోగ్యంగా జీవించాలి

## ఘనంగా ఆయుష్, హోమియోపతి దినోత్సవ వేడుకలు..

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం మనోహర్



యాదాద్రి జిల్లా,ఏప్రిల్ 10, క్రైమ్ మిర్రర్ : ప్రతి ఒక్కరూ యోగ సాధనను అలవాటు చేసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చునని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్ తెలిపారు.తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహిస్తున్న హెల్త్ వీక్ డే--5 లో కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం ఆయుష్, హోమియోపతి దినోత్సవం సందర్భంగా హోమియోపతి వైద్యశాస్త్ర పితామహుడు డా. సి.ఎఫ్. శామ్యూల్ హానిమన్ 271వ జయంతిని పురస్కరించుకొని, జిల్లా స్థాయిలో డా.ఎం. మనోహర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అధ్యక్షతన, కలెక్టరేట్ ప్రాంగణం నందు ఉదయం 6:30 నుండి 7:30 వరకు కు యోగ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 70 మంది అధికారులకి మరియు సిబ్బందికి రామకృష్ణ, ఝాన్సీ, సరిత యోగ లు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. జిల్లా స్థాయిలో హోమియోపతి, ఆయుర్వేద,యునాని మూడు విధాల వైద్య విధానాలతో కూడిన మెగా ఆయుష్ వైద్య శిబిరంలో జిల్లా స్థాయిలో సీ.ఎం. ఓ డా. జే ఆర్ . సంగీత, ఎస్ ఎం ఓ డా. కే . బాల భవాని , క్యాంప్ ఇంచార్జి ఎంఓ డా. కే . సద్గుణ, జిల్లా ఇన్చార్జి ఎమ్ఓ డా. వి . విజయ లక్ష్మి, చౌటుప్పల్ ఎం ఓ, జి హెచ్ డి డా. సిహెచ్. శ్రీనివాస్, డా. పి . కవిత,డా. రోజ్ మేరీ లతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిబిరానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. మనోహర్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. మనోహర్ మాట్లాడుతూ... యోగా అనేది శారీరక,మానసిక, ఆధ్యాత్మిక ఆరోగ్యానికి మేలు చేసే పురాతన భారతీయ సాధన అని తెలిపారు. ఇది శరీరాన్ని, మనసును ఏకం చేసి ఒత్తిడిని తగ్గించి రక్తప్రసరణను మెరుగుపరుస్తుందన్నారు. నిత్య యోగాభ్యాసం వల్ల ఏకాగ్రత పెరగడంతో పాటు, రక్త పోటు కూడా నియంత్రణంగా ఉంటుందని సూచించారు. ప్రతి ఒక్కరు యోగ సాధనను అలవాటు చేసుకుని ఆరోగ్యంగా జీవించాలని కోరారు. హోమియోపతి, ఆయుర్వేద మరియు యునాని వైద్య విధానాలు సహజసిద్ధమైన చికిత్సలను అందిస్తూ, వ్యాధి నివారణతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సాధనలో కీలక పాత్ర పోషిస్తాయన్నారు . ఆయుర్వేదం మూలికలు, ఆహార నియమాలు, యోగా మరియు జీవనశైలి మార్పుల ద్వారా వాత--పిత్త--కఫ సమతుల్యతను కాపాడి వ్యాధులను మూలాల నుండి తగ్గిస్తుంది. హోమియోపతి "సమానమైనది సమానమైనదాన్ని నయం చేస్తుంది" అనే సూత్రంపై సూక్ష్మ మోతాదుల మందులతో, దుష్ప్రభావాలు లేకుండా చికిత్స అందిస్తుందన్నారు. యునాని వైద్య విధానం శరీరంలోని రక్తం, కఫం, పసుపు పిత్తం, నల్ల పిత్తం అనే నాలుగు రసాల సమతుల్యతను పునరుద్ధరించడంపై దృష్టి సారిస్తుందన్నారు . ఈ మూడు విధానాలు సహజ వనరులైన మూలికలు, ఖనిజాల ఆధారంగా మందులు తయారు చేయడం, రోగి శరీర తత్వం ఆధారంగా వ్యక్తిగత వైద్యం అందించడం, ఆర్థరైటిస్, చర్మ వ్యాధులు, ఆస్తమా వంటి దీర్ఘకాలిక సమస్యల నిర్వహణలో ఉపయోగకరంగా ఉండడం, అలాగే రోగనిరోధక శక్తిని పెంపొందించడం వంటి ముఖ్యమైన ప్రయోజనాలను కలుగుతాయి అన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో హోమియోపతి:82 ఆయుర్వేద:40 మరియు యునాని :60 మొత్తం : 182 మంది రోగులు ఈ క్యాంపు ద్వారా చికిత్స పొందారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ పాండు నాయక్ , డా. జే ఆర్ సంగీత, డా. కే . బాల భవాని,డా. కే . సద్గుణ, గ డా. ఎ. విజయ లక్ష్మి, డా. జష్ట్ర. శ్రీనివాస్, డా. పి . కవిత, డా. రోజ్ మేరీ, ఎం సతీష్ రెడ్డి,ఎండీ . అన్వర్ అహ్మద్, ఏ మమత, శ్రీమతి జి . శ్రీదేవి, అయేషా తహసీన్, వి ఝాన్సీ, వి . రాధిక, యోగ ఇన్స్పెక్టర్ ఏ.సరిత, యన్ రామకృష్ణ, డా. ఏ . అశ్విని,జే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

## హనుమాన్ దేవాలయంలో ఎంఎల్ఏ పూజలు



మునుగోడు క్రైమ్ మిర్రర్: మునుగోడు గ్రామపంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవిగూడెంలో గల హనుమాన్ దేవాలయంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గ్రామ ప్రజలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు..సర్పంచ్ పాలకూరి రమాదేవి నరసింహ గౌడ్, ప్రజాప్రతినిధులు గ్రామస్థులు,ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ పరిధిలోని బలిజగూడ రోడ్లో మరియు ముదిరాజ్ కాలనీలో బెల్ట్ షాప్ లపై రైడ్

## ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారిపై కేసు నమోదు చేసి విచారిస్తున్నాం

## హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్



ఎల్బీనగర్ ఏప్రిల్ 10 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బలిజగూడ రోడ్లో ఒక కిరాణం షాప్ లో కృష్ణ అనే వ్యక్తి అక్రమంగా మద్యం అమ్ముతున్నాడని సమాచారం అందడంతో అక్కడికి వెళ్లి దాదాపు 20 మద్యం బాటిళ్లను సీజ్ చేసే కృష్ణ అనే వ్యక్తిపై కేసు నమోదు చేశామని అన్నారు. అదేవిధంగా ముదిరాజ్ కాలనీలో అక్రమంగా మద్యాన్ని ఎక్కువ ధరకు అమ్ముతున్న ఇంట్లో సోదా చేయ గా అక్కడ కూడా మందు సీసాలను స్వాధీనపరుచుకొని మద్యం అక్రమంగా అమ్ముతున్న వ్యక్తి సంగిశెట్టి వెంకటేష్ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతను పైన కూడా కేసు నమోదు చేశామని ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు.

# అక్రమంగా తరలిస్తున్న 70 బస్తాల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసిన హయత్ నగర్ పోలీసులు



ఎల్బీనగర్ ఏప్రిల్ 10 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి : హయత్ నగర్ ఇన్స్పెక్టర్ నాగరాజ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పెద్ద అంబర్పేట్ గాంధీ కమాన్ వద్ద టీఎస్ 13 టి 1319 అశోక్ లేలాండ్ దోస్త్ వాహనంలో 70 బస్తాల రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా పక్కా సమాచారంతో ఆ వాహనాన్ని పట్టుకొని సీజ్ చేసాము అని అన్నారు. బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న వ్యక్తి సయ్యద్ ఖాజా అని వాహనాన్ని నడుపుతున్న వ్యక్తి మహమ్మద్ సాబీర్ అని అన్నారు. 70 బస్తాల బియ్యాన్ని మరియు వాహనాన్ని సీజ్ చేసి డ్రైవర్ మహమ్మద్ సాబీర్ ను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నాము అని అన్నారు.

# ఎస్హెచ్ఓగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై లక్ష్మీనారాయణని మర్యాద పూర్వకంగా కలిసిన పల్లెర్ల చేనేత సహకార సంఘం సభ్యులు



ఆత్మకూరు(ఎం)క్రైమ్ మిర్రర్,ఏప్రిల్ 10: యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శుక్రవారం రోజు పల్లెర్ల చేనేత సహకారం సంఘం సభ్యులు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో ఎస్హెచ్ఓగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై లక్ష్మీ నారాయణని మర్యాద పూర్వకంగా కలిసి శాలవతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షులు ఏలూరి సుదర్శన్ , చేనేత సహకార సంఘం డైరెక్టర్లు గుర్రం వాసుదేవ్ , గుర్రం మల్లేషం , చేనేత నాయకులు పొడుగు వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు .

# విద్యార్థులపై భారం తగ్గించేలా విద్యా వ్యవస్థలో పారదర్శకత తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకోవాలి

క్రైమ్ మిర్రర్ ఖమ్మం ప్రతినిధి : ఖమ్మం జిల్లాలోని పలు కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్నాయని ఎగ్జామ్స్ రిజల్ట్స్ రాకముందే ఫీజు రాయితీలు,ప్రత్యేక ఆఫర్లు పేరుతో అడ్మిషన్లు తీసుకుంటూ తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయినీ, కావున జిల్లాలోని అన్ని ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకొని అవసరమైతే వాటి గుర్తింపును రద్దు చేయాలని అలాగే అక్రమ సమ్మర్ క్లాసులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ ) సూపరింటెండెంట్ కు సేవాలాల్ విద్యార్థి సేన ఆధ్వర్యంలో వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో సేవాలాల్ విద్యార్థి సేన ఖమ్మం జిల్లా అధ్యక్షులు భూక్యా సాయి కుమార్,భూక్య నాగరాజు,భానోత్ హేమంత్,పెద్దపులి రాకేష్,భూక్య హరి,మాలోత్ నరేష్,భూక్య నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యానగర్ లో ద్విచక్ర వాహనం చోరీ

క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి: కల్వకుర్తి పట్టణం విద్యానగర్ లో ద్విచక్ర వాహనం చోరీకి గురైన సంఘటన చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్తే కల్వకుర్తి విద్యానగర్ లో నివసిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు పి శ్రీనివాస్ తన ద్విచక్ర వాహనాన్ని టీఎస్ 31 ఏ 9129 స్ప్లెండర్ వాహనాన్ని గురువారం ఇంటి ముందు సాయంత్రం 3 గంటల సమయంలో పార్కింగ్ చేశాడు. అరగంట తర్వాత వచ్చి చూసేసరికి వాహనం చోరీకి గురైంది. ఈ విషయాన్ని బాధితుడు కల్వకుర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. గత వారం కింద కూడా పోస్ట్ ఆఫీస్ దగ్గర పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనం చోరీకి గురైన సంఘటన విధితమే.

క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు


# వైద్య విద్యార్థులకు మెరుగైన వసతులు

## నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది.. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (నాగర్ కర్నూల్)** మారుమూల గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎమర్జెన్సీ సమయాల్లో వైద్య సేవలను అందించడం ద్వారా ప్రజల ప్రాణాలు కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్రిటికల్ కేర్ సెంటర్లను రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పడం జరుగుతుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ గారు అన్నారు. శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాల ఆవరణలో 23 కోట్ల 75 లక్షల రూపాయల వ్యయంతో 50 బెడ్ల సామర్థ్యంతో అత్యాధునిక వసతులతో నిర్మించిన క్రిటికల్ కేర్ బ్లాక్ అత్యవసర సేవల విభాగాన్ని, తెలకపల్లి మండల కేంద్రంలో 1కోటి 59 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, రాష్ట్ర ఆరోగ్య, వైద్య కుటుంబ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా జెడ్. చోంగ్తూ, కమిషనర్ సృజన, పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవిందర్ నాయక్, నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, తో కలిసి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆరోగ్య శాఖ మంత్రి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరిగినా, హార్ట్ స్ట్రోక్ వచ్చినా, విష జ్వరాలు ప్రబలినా ఇకపై హైదరాబాద్ కు పరుగులు తీయాల్సిన అవసరం లేకుండా ఉండేందుకే నాగర్ కర్నూల్ జిల్లా లాంటి మారుమూల గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరోగ్య సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్రిటికల్ కేర్ బ్లాక్ ద్వారా అత్యవసర సేవల విభాగాలను ఏర్పాటు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు తమ సొంత జిల్లాల్లోనే కార్పొరేట్ స్థాయి ఎమర్జెన్సీ వైద్యం అందించేందుకు క్రిటికల్ కేర్ బ్లాక్(సీసీబీ)లను అందుబాటులోకి తేవడంతో ప్రజల ఆరోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఎంత ప్రాముఖ్యత ఇస్తుందో ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ఆధునిక వైద్య పరికరాలను ఏర్పాటు చేయడం వంటి చర్యలు వేగవంతంగా చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ మరియు దూర ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత విస్తరించేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా వైద్యుల మరియు నర్సుల ఖాళీలను భర్తీ చేయడానికి భారీ స్థాయిలో నియామకాలు చేపడుతున్నామని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని 35 వైద్య కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన, ఆధునిక విద్యాబోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ పేర్కొన్నారు. నాగర్ కర్నూలు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అవసరమైన మెడికల్ మసతుల కల్పనకు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రెండు కోట్ల అరవై ఐదు లక్షల రూపాయలు అందుబాటులో ఉంచడం జరిగిందని, అవసరమైన వైద్య పరికరాల కొనుగోలుకు నేరుగా కలెక్టర్ కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ మెడికల్ కళాశాల విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో విద్యార్థులు విద్యా సౌకర్యాలు, హాస్టల్ వసతులు, క్లినికల్ ట్రైనింగ్, స్టైపెండ్లు వంటి అంశాలపై తమ అభిప్రాయాలు, సమస్యలను వెల్లడించారు. మంత్రి వాటిని శ్రద్ధగా విని, సంబంధిత అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కారం చూపాలని సూచించారు. నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ... జిల్లా ఆసుపత్రిని 550 పడకల సామర్థ్యానికి అభివృద్ధి చేసి నాణ్యమైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రి మరియు మెడికల్ కళాశాల అభివృద్ధి జరుగుతున్నందుకు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నేడు జిల్లా కేంద్రంలో 23 కోట్ల 75 లక్షల రూపాయలతో క్రిటికల్ కేర్ బ్లాక్ ను ప్రారంభం చేయడం నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ కళాశాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల అభివృద్ధి మూలికవస్తులు సిబ్బంది డాక్టర్లు వసతులను మెరుగుపరుస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోజువారి సేవలపై ఎమ్మెల్యే మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి కూడా పరిస్థితిని సమీక్షించి, అవసరమైన సిబ్బంది నియామకం, సదుపాయాల మెరుగుదలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర మున్సిపల్ వైస్ చైర్మన్ బాదాం రమేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, టౌన్ ప్రెసిడెంట్ జక్కా రాజు,డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మాధవ్ రెడ్డి,డీఎంహెచ్వో రవి నాయక్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఉషారాణి, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, వైద్య విద్యార్థులు, అధికారులు, వివిధ ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూములపై అక్రమాల ఆరోపణలపై బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** నాదర్గుల్‌లో 373 ఎకరాల ప్రభుత్వ భూముల అన్యాక్రమణ అంశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉప నేత, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద, ఎమ్మెల్సీలు దాసోజు శ్రావణ్, వాణిదేవి, జిల్లా పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య, పట్నం నరేందర్ రెడ్డితదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ సర్వే నంబర్ 673లో కొందరు కాంగ్రెస్ నేతలు అక్రమాలకు పాల్పడుతున్నారని, సుమారు 600 మంది రైతులను బౌన్సర్లు, గుండాలను ఉపయోగించి బెదిరిస్తూ భూములను కబ్జా చేస్తున్నారని అన్నారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌కు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని, అలాంటి కాంగ్రెస్ నేతలపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చుట్టూ రేకులతో బారికేడ్లు నిర్మించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కోర్టులకు సంబంధించిన భూముల్లో రైతుల బోర్లు పగలకొట్టి, వ్యవసాయం చేసుకునే రైతులను బలవంతంగా వెళ్లగొడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా షెడ్లు నిర్మిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. స్థానిక ఆర్డీవోకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడటానికి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.

## ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకై మంత్రికి వినతి



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి, కడ్తాల్, వెల్దండ మండల కేంద్రాలలో 50 పడకల ఆస్పత్రులతో పాటు తుక్కుగూడ నుండి కల్వకుర్తికి మధ్యలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలనీ కోరుతూ శుక్రవారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వినతి పత్రం అందజేశారు. మీ ప్రాంతంలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుతో ఇక్కడికి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

## ఘనంగా అమ్మపాలెం సర్పంచ్ గాలిబ్ పాషా జన్మదిన వేడుకలు




**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అమ్మపాలెం గ్రామంలోని సేవాలాల్ బంజారా కాలనీలో గ్రామ సర్పంచ్ షేక్ గాలిబ్ పాషా జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు ఒకటో వార్డు సభ్యురాలు బానోతు పద్మ నివాసం దగ్గర నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నా పెద్దా తేడా లేకుండా గ్రామ ప్రజలంతా భారీగా హాజరై ఆనందోత్సాహాలతో కేక్ కట్ చేసి సర్పంచ్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం గాలిబ్ పాషా ని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ బంజారా కాలనీ ప్రజలతో పాటు పదో వార్డు సభ్యురాలు భానోతు లాలమ్మ బానోతు గోపీనాథ్ అలాగే యువకులు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగుల సమ్మెకు సంపూర్ణ మద్దతు

## సిఐటియూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జాజాల రుద్రకుమార్



**గండిపేట(క్రైం మిర్రర్):** విద్యుత్ ఆర్టిజన్ ఉద్యోగులకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నామని సిఐటియూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జాజాల రుద్రకుమార్ తెలిపారు. రాజేంద్రనగర్ డివిజన్ ఆఫీస్ శివరాంపల్లి డిఈవో ఆఫీస్ ముందు విధులను బహిష్కరించి ఆందోళన బాటపట్టిన సిబ్బందికి సిఐటియూ పూర్తి మద్దతు తెలిపింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టిజన్స్ ఉద్యోగుల నిజమైన సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన సమ్మె న్యాయమైనదన్నారు. తమకు సమాన పనికి సమాన వేతనం కావాలంటూ ఆందోళన బాట పట్టారన్నారు. తెలంగాణ రాష్ట్ర విద్యుత్ సంస్థలో పని చేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులు ఆరు ప్రధాన డిమాండ్లతో ఆందోళన చేస్తున్నారన్నారు. ఆర్టిజన్ ఉద్యోగులలో విద్యార్హతలను బట్టి ఉద్యోగుల కన్వర్షన్ చేయాలన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న ఏపిఎస్ఈబి సర్వీస్ రూల్స్ అంటే ప్రస్తుతం ఉన్న ఓఅండ్ఎం సర్వీస్ రూల్స్‌ను అమలు చేయాలన్నారు. 2016 డివిజన్ కంటే ముందు నుంచి విద్యుత్ సంస్థలో పని చేస్తూ నేటికి అవుట్ సోర్సింగ్ కాంట్రాక్టు కార్మికులుగా పని చేస్తున్న వారిని ఆర్టిజన్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న పీస్ రేట్ కార్మికులకు జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలన్నారు. 2026 పిఆర్‌సి వేతన సవరణ తక్షణమే అమలు చేయాలన్నారు. ఆరు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం యాజమాన్యం తక్షనమే అమలు చేయాలంటూ 10 యూనియన్లు కలిసి ఈ పోరాటం చేయడం ఐక్యమత్యానికి నిదర్శనమన్నారు. ఒకే సంస్థలో పని చేస్తున్న ఉద్యోగులకు రెండు విధానాలు ఎందుకు అంటూ వారు ప్రశ్నించారు. రెగ్యులర్ ఉద్యోగులు చేస్తున్న ప్రతిపని ఆర్టిజన్‌గా తాము కూడా చేస్తున్నామని పని ఒకటే అయినప్పుడు విధానాలు రెండు ఎందుకు అంటూ ప్రశ్నిస్తున్నారన్నారు. ఆర్టిసన్ వ్యవస్థ ఏర్పడినప్పుడు 2016 డిసెంబర్ కటాఫ్ తేదీగా ప్రభుత్వం నిర్ణయించింది. ఏదైనా కారణాల వల్ల అంతకంటే ముందుగా అవుట్సోర్సింగ్ కాంట్రాక్టర్ కార్మికులుగా పనిచేస్తున్న వారు ఆర్టిసన్ గా నమోదు చేయించుకోలేకపోయారని కానీ వారిని కూడా ఆర్టిసన్ గా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారు. గతంతో పోలిస్తే నేడు వినియోగదారులకు విద్యుత్ సరఫరా ఎంతో మెరుగుపడిందని అది ఆర్టిసన్ ఉద్యోగుల పనికి నిదర్శనంగా పేర్కొన్నారు. ఎవరిని ఇబ్బంది పెట్టాలని తమ ప్రధాన ఉద్దేశం కాదని ప్రతి వినియోగదారుడు మాకు ఆప్తమిత్రుడు అని తెలిపారు. విద్యుత్ సంస్థ యాజమాన్యం మొండివైఖరి మరి ప్రభుత్వం మొండి వైఖరి వల్లనే తాము ఆందోళన బాట పట్టాల్సి వచ్చిందన్నారు. విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న పిఎస్ రేటు కార్మికులకు 2026 వేతన సవరణ అమలు చేయాలి జీవో నెంబర్ 11 ప్రకారం కనీస వేతనాలు చెల్లించాలి స్టాండింగ్ ఆర్డర్స్ రూల్స్ రద్దుచేసి ఏపిఎస్ఈబి సర్వీస్ రూల్స్ ను అమలు చేయాలి తమ డిమాండ్లను యాజమాన్యం ప్రభుత్వం ఆమోదం తెలిపేంతవరకు ఆందోళన విరమించేది లేదని వారు స్పష్టం చేస్తున్నారు. ప్రభుత్వం యాజమాన్యం మొండి వైఖరి అవలంబిస్తే రాష్ట్రం అంధకారంలోకి పోతుందంటూ ఆర్టిసన్స్ ఉద్దేశించి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా నాయకులు అరుణ్‌నాయక్, జిల్లా కమిటీ సభ్యులు వెంకటయ్య, నాయకులు, ఆర్టిజన్ కార్మికుల చైర్మన్ రాజు, కన్వీనర్ ఎన్.స్వామి, కోఆర్డినేటర్ సీతారాం, ఖాజాభాషా, కార్మికులు పాల్గొన్నారు.




Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.